## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَوْ تَرٰۤی اِذْ وُقِفُوْا عَلَی النَّارِ فَقَالُوْا
يٰلَيْتَنَا نُرَدُّ وَلَا نُكَذِّبَ بِاٰيٰتِ رَبِّنَا
وَنَكُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ (الانعام:28)

**అనువాదం:** వారిని నరకం ముందు నిలబెట్టబడినప్పుడు ఒకవేళ నీవు చూసినచో అప్పుడు వారు “ మమ్ములను తిరిగి పంపినచో మేము మా ప్రభువు సూక్తులను నిరాకరించకుండా, మేము విశ్వాసులలోని వారమై ఉంటాము ” అని అందురు.

**(అన్అమ్: 28).**


بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: **7**
సంచిక : **47**
వార్షిక చందా 600/-రూ॥

**24 నవంబర్ 2022 క్రీ, శ. 28 రబీఉస్సాని 1444 హి,ఖ. 24 నభువ్వత్ 1401 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

హదీసులోని భవిష్యవాణి పూర్తయినందున ఈ ఖచ్చితమైన సంఘటన హదీసు స్వచ్ఛతకు ఒక నిదర్శనమైనది. కనుక సందేహమున ఏర్పడిన విమర్శకు ఎలాంటి స్థానము లేదని సూచించబడెను. అనగా భవిష్యవాణి పూర్తయి అదొక సత్యవంతుని వాక్యమని సాక్ష్యమిచ్చుచున్నది.

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

సూర్య, చంద్ర సూర్య గ్రహణముల గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

“చిహ్నము తర్వాత చిహ్నము ప్రత్యక్షమగుచున్నను మౌల్వీలు సత్యమును స్వీకరించే వైపు దృష్టి సారించనందుకు నాకు ఆశ్చర్యము కలుగుతుంది. ప్రతి మైదానములో అల్లాహ్ వారికి ఓటమి కలిగించుచున్నాడని కూడ వారు చూడరు. ఏదేని ఒక దైవ బలపరచు సంకేతము వారి పక్షమున కూడ పూర్తి కావాలని వారు ఎంతో ఆశపడుచున్నారు. కాని బలపరిచే బదులు దిన దినము వారి అవమానము, అసఫలము అగుట నిరూపితమగుచున్నది. (అనగా వారి దురదృష్టము, అసఫలము ఋజువగుచున్నది.) కాలజ్ఞానుల ద్వారా వ్యాపించిన వార్తల ప్రకారము వర్తమాన రమజాన్‌లో సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు మహ్దీ, మసీహ్ ప్రకటితునిగా ఈ ఒక్క వ్యక్తే మైదానములో నిలిచి యున్నాడు, ప్రజలు అతని వైపు మొగ్గు చూపుతారేమోనని మౌల్వీల హృదయములలో అందోళన మొదలయ్యెను. అప్పుడు ఈ సంకేతమును దాచి పెట్టుటకు ప్రథమముగా ఈ రమజాన్‌లో చంద్ర, సూర్య గ్రహణము సంభవించదు, వారి ఇమామ్ మహ్దీ ప్రభవించినప్పుడు సంభవించునని కొందరు ప్రచారము చేయడం మొదలు పెట్టిరి. రమజాన్‌లో చంద్ర, సూర్య గ్రహణము సంభవించిన తర్వాత ఈ చంద్ర, సూర్య గ్రహణము హదీస్ ప్రకారము సంభవించలేదని సాకులు చెప్పిరి. ఎందుకనగా హదీసులలో చద్రునికి మొదటి రాత్రి గ్రహణము, సూర్యునికి మధ్య రాత్రి గ్రహణము సంభవించునని యున్నది.” ఇట్లనిరి. “వాస్తవానికి ఈ సూర్య, చంద్ర గ్రహణములో చంద్రునికి 13వ తేదీన రాత్రి గ్రహణము పట్టగా సూర్యునికి 28వ రోజున గ్రహణము పట్టినది.హదీసులో మాసపు మొదటి రాత్రి ఉద్దేశించబడలేదు, ఎందుకనగా మొదటి రాత్రిని **ఖమర్** అనరు. దానిని **హిలాల్** అందురు. హదీసులో **ఖమర్** పదము కాక **హిలాల్** అను పదము తెలుపబడెనని నచ్చజెప్పబడెను. హదీసు భావమేమనగా చంద్రునికి చంద్ర గ్రహణ రాత్రులలోని మొదటి రాత్రి గ్రహణము సంభవించును. అనగా మాసములోని 13వ రాత్రి. సూర్యునికి మధ్య రోజు గ్రహణము సంభవించుననగా సూర్య గ్రహణ తేదీలలోని మధ్య తేదీ 28వ తేదీన గ్రహణము పట్టును. అప్పుడు ఈ అవివేక మౌల్వీలు ఈ వాస్తవమైన భావమును విని తలదించుకొనిరి. అనంతరం హదీసు కథకులలో ఒక వ్యక్తి మంచి వ్యక్తి కాదని నిస్సిగ్గుగా మరో సాకు వెతికిరి. (అనగా హదీసును తెలిపిన వ్యక్తులలో ఒక వ్యక్తి మంచి వాడు కాదు.) హదీసులోని భవిష్యవాణి పూర్తయినందున ఈ ఖచ్చితమైన సంఘటన హదీసు స్వచ్ఛతకు ఒక నిదర్శనమైనది. కనుక సందేహమున ఏర్పడిన విమర్శకు ఎలాంటి స్థానము లేదని సూచించబడెను. అనగా భవిష్యవాణి పూర్తయి అదొక సత్యవంతుని వాక్యమని సాక్ష్యమిచ్చుచున్నది. అతడు సత్యవంతుడు కాదు, అసత్యుడని అనుట స్పష్టమైన విషయములను తిరస్కరించుట అగును. సదా ముహద్దిసుల నియమమేనగా నమ్మకమును సందేహము రద్దు చేయలేదని అందురు. భవిష్యవాణి తన భావన ప్రకారము ఒక మహ్దీ ప్రకటితుని కాలములో పూర్తి అగుట ఎవరి నోట ఆ వాక్యములు వెలువడినవో అతడు సత్యమే పలికినాడని నమ్మకము కలిగించుచున్నది. అతని (కథకుని) వ్యవహారములో మాకు అనుమానమున్నదని అనుట ఒక సందేహమే. ఎప్పుడైనా అసత్యుడు కూడ నిజము చెప్పునా. (అనగా అసత్యుడు కూడ ఎప్పుడైనా సత్యము పలుకవచ్చునా) ఇంకా ఈ భవిష్యవాణి మరి కొన్ని విధాలుగా కూడ ఋజువైనది. హనఫీలలోని కొందరు మహానులు దీనిని వ్రాసినారు. కనుక నిరాకరించుట న్యాయము కాదు, మొండితనమగును. ఈ ఆశ్చర్యకర సమాధానములు విని ఈ హదీసు సరియైనదే అని వారు ఒప్పుకొనక తప్పలేదు. అయినను త్వరలోనే ఇమామ్ మహ్దీ ప్రభవించును, ఈ వ్యక్తి (అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం) వాగ్దత్త ఇమామ్ కాదు, అతడు వేరే, వీరి తర్వాత త్వరలో అవతరించునని వారనిరి. కాని వారి ఈ సమాధానము కూడ పసలేని, నిరాధారమని ఋజువైనది. ఎందుకనగా మరో ఇమామ్ అయినచో హదీసు భావము ప్రకారము శతాబ్దపు ఆరంభములో రావలసియుండెను. కాని శతాబ్దములోని పదిహేను సంవత్సరములు గడిచిపోయినవి. ఎటువంటి ఇమామ్ ఇంత వరకు అవతరించలేదు. ఇప్పుడు వీరి తరపున అంతిమ సమాధానమేమనగా వీరు అవిశ్వాసులు. వీరి పుస్తకములను చూడకుము. వీరితో సమావేశము కాకూడదు. వీరి మాటలు ప్రభావితము చేయును కనుక వీరి మాటలను వినకుము. కాని ఎంత గుణపాఠం పొందవలసిన విషయమిది. ఆకాశము కూడ వారికి విరుద్ధముగా మారినది, భూమి ప్రస్తుత పరిస్థితి కూడ వారికి వ్యతిరేకముగా మారెను. ఇది ఎంత అవమానము. ఒక వైపు ఆకాశము వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చుచున్నది, మరో వైపు శిలువ విజయము వలన భూమి కూడ సాక్ష్యమిచ్చుచున్నది. (జరూరతుల్ ఇమామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 13 పుట 507-509)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2304) కఅబ్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు. వారు తన తండ్రిని గూర్చి ఇలా తెలిపారు. వారికి మేకలుండేవి. అవి సలఅ పర్వతముపై మేస్తుండేవి. మా సేవకురాలు ఒకరు మా మేకలో ఒక మేక చనిపోవడాన్ని గమనించింది. ఆమే ఒక రాయిని తీసుకొని ఆ మేకను (జబాఅ ) కోసివేసింది. హజ్రత్ అకబ్ రజి తమ కుటుంబీకులతో ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ విషయంను గూర్చి అడిగి తెలుసుకోకుండా ఎవరు ఆ మాంసాన్ని తినకూడదని అన్నాను. లేదా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి ఎవరినైన పంపించి ఈ విషయంను గూర్చి తెలుసుకోనంత వరకు అని అని ఉండవచ్చును. వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ మాసంను గూర్చి అడుగగా, లేదా ఎవరినైన పంపించి అడిగించగా, హుజూర్ (స) ఆమాంసాన్ని తినవ చ్చునని అనుమతి నిచ్చారు. ఉబైదుల్లాహ్ ఇలా అన్నారు. నాకు నచ్చిన విషయమేమనగా, ఆమే ఒక సేవకురాలైనా కూడ మేకను (జబాఅ) చేసింది.

విశ్లేషణ: హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలీ ఉల్లావ్ షా రజియల్లాహ్ అన్హు ఇలా తెలిపారు. ఈ హదీస్ హలాల్ మరియు హరామ్ పరిదికి చెందినది కాదు. పర్యవేక్షణకు చెందినది. ఆ సేవకురాలు ఆ మేకలుగల వ్యక్తి యాజమాన్యంలో ఉన్నది. అందుకే ఆ మేకల మందను కాపాడవలసిన బాధ్యత ఆమేపై ఉన్నది. అందుకే ఆమే ఎంతో సమయస్ఫూర్తిని ప్రదర్శిస్తూ చనిపోతున్న మేకను చూసి వెంటనే జబాఅ చేసింది. ఇలా పర్యవేక్ష బాధ్యతలు తీసుకున్నవారు, యాజమాన్య బాధ్యత ఉన్నవారు చేయవచ్చును. అది సమంజసమే అనబడుతుంది. పర్యవేక్షకుడు నష్టాన్ని నుండి కాపాడడానికి తప్పని పరిస్థితులలో అలా చేయు అధికారంను కల్గియుంటాడు. **(బుఖారి కితాబుల్ బుయూఉ సంపుటి4, ప్రచురణ 2008).**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

**మొత్తానికి అల్లాహ్ తాలా అనుగ్రహం వలన పూర్తి స్థాయిలో అల్లాహ్ తాలా ఈ పర్యటనను అన్ని విధాలుగా విజయవంతం చేశాడు. అనుగ్రహించాడు. అల్లాహ్ తాలా ఇక ముందు కూడ ఇలాగే అనుగ్రహించుగాకా! ఆమీన్.**

**నేడు ఈ జాయిన్ నగరం వివిధ మతాలకు చెందిన వారికి ఒక గృహముగా నిలిచింది. ఈ మస్జిద్ అసూయపడే వారికి భిన్నముగా విశ్వాసుల దుఆలు ఆమోదించబడిన దానికి చిహ్నముగా నిలిచింది.**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు లభించిన ఇంతగొప్ప విజయానికి నేను అభినందనలు తెల్పుచున్నాను. ....ఈ మస్జిద్ కేవలం ఈ నగరానికే కాకుండా నలువైపుల కూడ నమ్మకం అనే కిరణంగా నిలవాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.**

**అహ్మదియ్య జమాఅత్ ఇమాం రెండు విశిష్టలను విస్తరింప జేయుటకు అంకితమైపోయారు. ఒకటి మతస్వాతంత్ర్యము. రెండవది వివిధ మతాలతో సంప్రదింపులు జరుపడం.**

**ఖలీఫాను చూసిన తరువాత, వారి ప్రసంగాన్ని విన్న తరువాత చాలా మనశ్శాంతి లభించింది. ప్రపంచ శాంతి కోసం ఇంతగా ప్రయత్నించే మరొకరిని నేను ఇప్పటి వరకు చూడలేదు. చాలా మంచి భావన కల్గింది.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 21 అక్టోబర్ 2022, (21 ఇఖాఅ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ టేలీఫోర్డ్ ఇస్లామాబాద్ యు.కే లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ -

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ○

اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

మీకు తెల్సినట్లుగా గత కొన్ని రోజులుగా నేను అమెరికాకు చెందిన కొన్ని జమాఅత్‌లను పర్యటించాను. ఎం.టి.ఏ ద్వారా మరియు జమాఅత్ యొక్క ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కూడ వార్తలు ప్రసారాలు అవుతూనే ఉన్నాయి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ పర్యటన విజయవంతమైనది. మొత్తానికి ఇవియే గాకుండా ఇతర ప్రాపంచిక చానల్స్‌కూడ ఈ కార్యక్రమాలను చాలా వరకు ప్రసారం చేశాయి.

అన్ని విధాలుగా అల్లాహ్ తాలా అనుగ్రహపు దృశ్యాలను వీక్షించు భాగ్యం లభించింది.

ఈ పర్యటన వలన మనవారిపై మరియు ఇతరులపై కూడ చాలా మంచి ప్రభావం పడింది. ఒక యువకుడు తన మిత్రునితో ఇలా అన్నాడు. నా మేధస్సులో జమాఅత్ మరియు ఖిలాఫత్ ను గూర్చి కొన్ని ప్రశ్నలు తలెత్తున్నాయి. కొన్ని భయాలు కూడ ఉన్నాయి. కాని ఈ పర్యటన వలన ఆ ప్రశ్నలు మరియు భయాలు కూడ దూరమైపోయాయి. ఇలా చాలా వరకు అనేక అనుకూల ప్రభావాలు ఏర్పడినాయి. ఆ తరువాత ప్రజలు, పిల్లలు, మహిళలు, పురుషుల భేటి కార్యక్రమాల తరువాత ఏర్పడిన మనోభావాల కథనాలు కూడ ఒక చాలా పెద్ద లీస్ట్‌గా ఏర్పడినాయి. వాటిని మీరు నివేధికలలో చదువుతూ ఉండవచ్చును. మరల జాయిన్ లో, డెలీస్‌లో, అదే విధముగా మేరిలాండ్‌కు చెందిన బైతుర్రహ్మాన్‌లో నమాజ్‌ల కొరకు మహిళలు, పిల్లలు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేను వస్తూపోతూ ఉన్నప్పుడు వారు చూపిన అభిమానంను చూసినచో వారి మనస్సులో ఖిలాఫత్ పట్ల అమితమైన ప్రేమ, స్వచ్ఛత, విధేయత ఉన్నదని ఎంతో స్పష్టముగా బహిర్గతమువుతుంది. విద్యావంతులు, ధనవంతులు, ప్రాపంచిక కార్యక్రమాలలో తీరికలేనివారు కూడ నమాజ్‌ల కొరకు చాలా గంటల వరకు వరుసలలో నిలబడియున్నారు. ఏదో విధముగా వారికి మస్జిద్‌లో చోటు దొరకాలని ఎదురు చూశారు. వీరు పనులు లేకుండా ఉన్నవారు కాదు. వారిలో వచ్చిన ఈ మార్పు, ఈ విధానం, ఈ నడవడిక అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారి మనస్సులో జమాఅత్ పట్ల, ఇస్లాం ధర్మం పట్ల అభిమానం ఉన్నదని వ్యక్త పరుస్తుంది. వారి మనస్సులో ఖిలాఫత్ పట్లకూడ అభిమానం ఉన్నదని తెలుస్తుంది. 11 నుండి 12 సంవత్సరాల బాలలు కూడ 5 నుండి 6 గంటల వరకు వరుసలలో నిల్చున్నారు. చెకింగ్ మరియు కోవిడ్ వలన టెస్ట్ కూడ చేస్తున్నారు. అందువలన ఆలస్యం అయినది. అయినా కూడ ఏ ఒక్కరు, ఏ అతిథి, జమాఅత్ సభ్యులు లేదా బయటివారు ఎవరు కూడ ఎలాంటి అభ్యంతరాన్ని వ్యక్తపర్చలేదు. ఒక విధముగా చెప్పదలచినచో మన వారు జమాఅత్ వ్యవస్థకు పూర్తి స్థాయిలో సహకరించారు. స్వచ్ఛత, వినయ విధేయతలను చూపించారు. జయాన్‌లో మరియు ఒక అతిథుడు తన అభిప్రాయాన్ని ఈ విధముగా తెలియజేశాడు. నేను చూశాను. చాలా పద్ధతితో ఈ వ్యవస్థ కొనసాగుతుంది. చెకింగ్ చేస్తున్నారు, ఆలస్యం అవుతుంది. అయినా కూడ ఎవ్వరు కూడ ఎలాంటి అభ్యంతరాన్ని వ్యక్తపర్చలేదు. ఒక 11 నుండి 12 సంవత్సరాల వయస్సు ఉన్న బాలుని తల్లిదండ్రులు నాతో ఇలా అన్నారు. మీరు వచ్చినప్పటి నుండి మా కుమారుడు మస్జిద్‌లోకి చేరుకోవడానికి 5 నుండి 6 గంటల వరకు వరుసలో నిలబడి ఉంటున్నాడు. ఏ విషయాన్ని పట్టించుకోవడం లేదు. నిజానికి ఇంతకు ముందు ఎన్నడు కూడ ఇంత శ్రద్ధతో నమాజ్‌లకు వెళ్ళేవాడు కాదు. మొత్తానికి పిల్లలు, బాలురు, బాలికలు, అందరిలో ఒక సంతోషం వెల్లువిరిసింది. ఆనందం కనిపించింది. ఇది ఈ జమాఅత్ పై అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం. నిర్వాహకుల అంచనాను దాటి అధికముగా నమాజ్‌లకు ప్రజలు వచ్చేవారు.

అల్లాహ్ తాలా వారిలో మస్జిద్‌తో ఉన్న ఈ అనుబంధాన్ని, నమాజ్‌ల చింతనను శాశ్వతమగా ఉంచునుగాకా!, ఎల్లప్పుడు ఇలాగే ఉందురు గాకా!, ఎల్లప్పుడు మస్జిద్‌లు నమాజ్ చేయువారితో నిండియుండును గాకా!, జమాఅత్ సభ్యులు చూపించిన స్వచ్ఛత, వినయ విధేయతలు వారిలో ఎల్లప్పటికి ఉండును గాకా!.

అమెరికా వంటి దేశాలలో ప్రజలు ధర్మాన్ని మర్చిపోతున్నారని భావిస్తుంటారు. కాని నాకు మాత్రం అధికులలో ధర్మం వైపు శ్రద్ధ ఉన్నట్లు, చింతన ఉన్నట్లు కనిపించింది. ఆర్థిక త్యాగాలలో వెనుకబడిఉన్న వారు కూడ వారు తమ కోసం, తమ పిల్లల కోసం, తమ వారసుల కోసం దుఆలు చేయమని ధర్మంతో, ఖిలాఫత్‌తో ముడిపడి ఉండడం కోసం ప్రత్యేకముగా అభ్యర్థించుకునేవారు. అల్లాహ్ తాలా జమాఅత్ సభ్యులను, మరియు అమెరికా వారిని స్వచ్ఛత మరియు విధేయతలో ఎల్లప్పుడు పెంపొందించును గాకా!.

అదే విధముగా మహిళలు, యువకులు, అన్సార్‌లు మరియు పిల్లలు కూడ ఈ సమయంలో చాలా శ్రమిస్తూ తమ విధులను నిర్వహించారు. మహిళలు, పురుషులు చాలా రోజులు నిద్రపోకుండా ఏర్పాట్లు చేశారు. నేను ముందుగా తెల్పినట్లుగా జమాఅత్‌సభ్యులు కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అంచనాకు మించి అధికముగా వచ్చారు. వేలాది సంఖ్యలో పాల్గొన్నారు. బైతుర్రహ్మాన్‌లో వారి సంఖ్య జల్సా సంఖ్యను మించి పోయింది. అయినా కూడ చాలా ఓర్పుతో పద్ధతిగా వారంరు తమ తమ బాధ్యతలను నిర్వహించారు. అల్లాహ్ తాలా అమెరికా వారి స్వచ్ఛతను, అభిమానాన్ని, వినయ విధేయతలను ఎల్లప్పుడు పెంచును గాకా!. అల్లాహ్ తాలా ఈ మార్పును తాత్కాలికమైనది కాకుండా శాశ్వతమైనదిగా చేయును గాకా!.

ఇప్పుడు నేను అన్యమతస్థుల అభిప్రాయాలను తెలియజేస్తాను. అల్లాహ్ తాలా అన్య మతస్థుల మనస్సులో కూడ అసాధారణమైన ప్రభావాన్ని కల్పించాడు. అల్లాహ్ తాలా వారి మనస్సులను తెరుచుగాకా!, వీరందరు సత్యాన్ని గుర్తుంచుదురు గాకా!. మొత్తానికి కొన్ని ప్రభావాలను వివరిస్తాను.

జాయిన్‌లో మస్జిద్‌ను నిర్మించడం జరిగింది. దానికి ఫతహ్ అజీం అని నామకరణం చేశారు. కావున అక్కడ ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ కార్యక్రమములో 161 మంది ముస్లిమేతరులు, అహ్మదీయేతర అతిథులు పాల్గొన్నారు. వారిలో కాంగ్రెస్‌కు చెందిన సభ్యులు, సభ్యురాల్లు, మేయర్స్, డాక్టర్స్, ప్రొఫేసర్స్, టీచర్స్, న్యాయవాదులు, ఇంజనీయర్స్ మరియు సెక్యూరిటికి చెందిన ప్రతినిధులతో పాటు వివిధ శాఖలకు చెందిన అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు.

జాయిన్ నగరపు మేయర్ గౌరనీయులైన బిల్లి మికీని గారు తమ అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తూ ఇలా అన్నారు: అంతర్జాతీయ్య అహ్మదియ్య ముస్లిం జమాఅత్ యొక్క మార్గదర్శకులను మస్జిద్ ఫతహ్ అజీం ప్రారంభోత్సవానికి ఆహ్వానించడం అనేది నాకు ఎంతో గర్వకారణంగా ఉన్నది. మరల ఇలా అన్నారు. ఇక్కడి జాయిన్ నగరంలో మా నినాదం "హిస్టోరిక్ పాస్ట్ అండ్ డైనమిక్ ఫ్యూచర్ " కొనసాగుతుంది. మా ఈ నగరం మధ్యలో ఈ అందమైన మస్జిద్ మా నినాదానికి ఒక ఆదర్శమైన నినాదంగా నిలిచింది. మరల ఇలా అన్నారు. ఈ మస్జిద్ మన గత స్మృతులకు మరియు భవిష్యత్తుకు ఒక వంతెనగా నిలవాలి.

ఈ మస్జిద్ విశ్వాస భరితమైన జమాఅత్‌కు చెందిన ప్రతినిథులతో నిండి యున్నా కూడ జాయిన్ నగరపు భవిష్యత్తుకు ఒక నమ్మకాన్ని కల్గిస్తుంది. అహ్మదియ్య జమాఅత్ వారు మన నగరానికి తీసుకవచ్చిన వారి నినాదాన్ని చూసినచో నాకు చాలా ఆనందం కల్గుతుంది. అన్యమతస్థులకు కూడ నమ్మకం కల్గుతుంది. మరల ఇలా అన్నారు. ఈ జమాఅత్ ఇస్లాం యొక్క ప్రవక్త అయినా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని గౌరవిస్తుంది. వారు క్రైస్తవులతో వాగ్దానం చేశారు. మరల ఇలా అన్నారు. అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సభ్యులు ఈ నగర వాసులకు చాలా గొప్ప గొప్ప సేవలు అందించారు. ఈ నగర అభ్యున్నతికి, ఈ నగర ప్రజల శ్రేయస్సు కొరకు, ప్రయోజనాల దృష్ట్యా వారు అందించిన సేవలకు నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాను. మేము ఈ నగరపు తాళం చెవిని అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇమాం గారికి అందిస్తున్నాము. తాళం చెవిని ఇస్తున్నాము. ఆ తరువాత వారు తాళం చెవిని కూడ అందించారు.

జాయిన్ నగరపు మేయర్ గారు తమ అభిప్రాయాలను మరల ఇలా తెలిపారు. నేను ఈ నగరంలో1962 నుండి జీవిస్తున్నాను. ఈ కార్యక్రమము జాయిన్ నగరానికి మరియు జమాఅత్ ప్రజలకు ఒక చారిత్రాత్మక కార్యక్రమముగా నిలుస్తుంది. ఆ తరువాత వారు నాతో కూడ చాలా భావోద్వేగంతో ఇలా అన్నారు. ఈ రోజు మీరు నన్ను మాట్లాడకుండా చేశారు. మీరు ఇక్కడ ఉన్నారనే ఆలోచన నాకు చాలా అనందాన్ని కల్గించింది.

ఇలీనోయిస్ జనరల్ అసెంబ్లి సభ్యులు గౌరవనీయులైన జోసీ మాసన్ గారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెలిపారు: జాయిన్ నగరంలో మస్జిద్ ఫతహ్ అజీం ను ప్రారంభించునట్టి చారిత్రాత్మక కార్యక్రమములో భాగస్వామిని కావడం నిజంగా నేను గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. జాయిన్ నగరం అహ్మదియ్య ముస్లిం జమాఅత్ కొరకు ఒక చారిత్రాత్మకంగా నిలిచింది. ఈ రోజు ఈ నగరానికి ప్రత్యేకమైన రోజు. జాయిన్ నగరానికి పునాది గత శతాబ్దాపు ప్రారంభంలో అలెగ్జండర్ డ్యూయి వేశారు. అతడు దీనిని ఒక థ్యూయొక్రెటిక్ నగరంగా తీర్చిదిద్దాలని చూశాడు. ఈ నగరపు ద్వారములు ఆ మతాన్ని విశ్వసించిన వారికి కాకుండా మిగిలిన వారందరి కొరకు మూసివేయబడ్డాయి. కాని నేడు ఈ జాయిన్ నగరం వివిధ మతాలకు చెందిన వారికి ఒక గృహముగా నిలిచింది. ఈ మస్జిద్ అసూయపడే వారికి భిన్నముగా విశ్వాసుల దుఆలు ఆమోదించబడిన దానికి చిహ్నముగా నిలిచింది.

అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు లభించిన ఇంతగొప్ప విజయానికి నేను అభినందనలు తెల్పుచున్నాను. ఇతర మతస్తులకు కూడ ఈ చాలెంజ్‌ను గూర్చి చాలా వివరముగా అర్థమైంది. మరల ఇలా అన్నారు. అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు ఒక ముస్లిం మార్గదర్శకులుగా శాంతి వ్యాపింపజేయుటకు కృషి చేస్తూన్నారు. మరల వారు ఇలా అన్నారు. వారు శాంతిస్థాపనకై శ్రద్ధను కల్పిస్తూ ప్రపంచ వ్యాప్త చట్ట నిర్వాహకులకు మరియు ఇతర మార్గదర్శకులతో సంభాషించారు . మరల ఇలా అన్నారు. శాంతిసామరస్యలతో ఉండే మరియు ఇతరులకు సేవలందించునట్టి జమాఅత్ ఈ నగరంలో ఉండడం మరియు ఇంత అందమైన మస్జిద్‌ను నిర్మించడం జాయిన్ నగరపు అదృష్టంగా భావించాలి.

ఈ మస్జిద్ కేవలం ఈ నగరానికే కాకుండా నలువైపుల కూడ నమ్మకం అనే కిరణంగా నిలవాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నేను జమాఅత్ సభ్యులకు ఈ నూతన మస్జిద్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకోని అభినందనలు తెల్పుచున్నాను. అదే విధముగా పార్లమెంట్‌లో కూడ ఒక వినతిని ప్రవేశపెట్టెదను.

మరల లాంటోస్ ఫౌండేషన్ ఫర్ హ్యూమెన్ రైట్స్ అండ్ జస్టీస్ అధ్యక్షురాలైన డాక్టర్ కత్రీనాలాంటోస్ గారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెలిపారు. నేను అహ్మదియ్య జమాఅత్ సభ్యులను ఎప్పుడు కలిసినా కూడ నా ఆధ్యాత్మికత అభివృద్ధి చెందుతున్నట్లుగా నేను గ్రహిస్తున్నాను. మరల ఇలా అన్నారు. ఇక్కడి జాయిన్ నగరంలో జరిగిన వాదోపవాదనలను గూర్చి విన్న తరువాత నాకు చాలా ఆశ్చర్యం వేసింది. ఆ కాలంలో అప్పటికి మోబైల్ ఫోన్, కంప్యూటర్ వంటి ఇతర ఏ సాధనాలు లేకున్న కూడ ఆ కాలంలో ఈ వాగ్వివాదానికి ఇంతటి ప్రాధాన్యత సంతరించు కున్నదంటే అద్భుతమే.

ఒక అభిమతం డాక్టర్ జాన్ డ్యూయిది. ఆ అభిమతానికి పునాది ద్వేషం, పరస్పరం విరోదం, ఈర్ష్య రాగద్వేశాలు. మరోవైపు మరొక అభిమతం. అది అహ్మదియ్య జమాఅత్ స్థాపకులైన హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారిది. ఈ అభిమతం పూర్తి గౌరవప్రదంగా, సహనశీలతతో కూడి యున్నది. పైగా దీని ఫలితాన్ని వారు పూర్తిగా అల్లాహ్ చేతికే అప్పగించారు. ఆతరువాత వెలువడిన ఫలితాన్ని అనగా ఈ వాగ్వివాదంలో ఎవరికి విజయం లభించిందిని కూడ మనం తెలుసుకున్నాము. నిశ్చయముగా ఇప్పుడు ప్రారంభించబోవుతున్న ఈ మస్జిద్ వైభోపేతమైన మస్జిదే. దీనికి ఫతహ్ అజీం అని నామకరణం చేశారు. దీని అర్థం కూడ ఒక వైభవోపేతమైన విజయం. ఈ వాగ్వివాదంలో అహ్మదియ్య జమాఅత్ మరియు అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులను వరించింది. మరల ఇలా అన్నారు. నా దృష్టిలో దీనిని ఇది కేవలం అహ్మదీయుల విజయంగా గాకుండా మనవత్వ విజయంగా చెప్పుకోవచ్చును. ఎందుకనగా దీని వలన పరస్పరం గౌరవమర్యాదలు, అభిమానం, సహనంలకు కూడ విజయం లభించింది. దాని ఆదర్శమును మనం నేడు ఈ గొప్ప జమాఅత్ ద్వారా చూస్తున్నాము. మరల ఇలా అన్నారు. ఈ రోజు మనం ఇక్కడ ఎంతో అందమైన శాంతియుత వాతవరణంలో కూర్చున్నాము. కావున పాకిస్తాన్‌లో ఉన్నటు వంటి అహ్మదీయులను కూడ గుర్తుంచుకోవలెను. అక్కడ వారు తమ అభిమతం వలన ప్రతిరోజు చెప్పుకోలేనంతగా పీడించబడుతున్నారు, బాధించబడుతున్నారు. వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అక్కడ ప్రభుత్వం ఉన్నా కూడ వారు తమను తాము ఒంటరిగానే భావించుకుంటున్నారు.

మరల జాయిన్‌కు చెందిన పూర్వపు కమీష్నర్ ఎమోస్ మౌంక్ గారు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ ఇలా అన్నారు: నా దృష్టిలో మీ బోధనలు అన్నింటిని గూర్చి పేర్కొనబడ్డాయి. ప్రపంచానికి ఈ బోధనల పట్ల అధిక అవగాహన ఉండవలెను. నా దృష్టిలో నేటి ప్రపంచపు సౌందర్యానికి రహస్యము కూడ ఈ బోధనలే. నేను నా ముందు ఉన్నటు వంటి బ్రౌషర్ ను చూస్తున్నాను. దానిపై న్యాయబద్ధత, ధర్మపాలన, స్వశ్చత, ప్రేమాభిమానాలను గూర్చి గలవు. నేడు ప్రపంచానికి వీటి అవసరమే ఉన్నది. విద్వేషాలను రూపుమాపినచో ప్రపంచము స్వర్గమును తలపిస్తుంది. నా అంచనా ప్రకారం ఈ సందేశాన్ని ప్రపంచీకులందరు వినాలి. ప్రపంచ సమస్యలకు ఇదొక్కటే పరిష్కారం.

ప్రొఫేసర్ క్రొగ్‌కన్సీడైన్ గారు ఇలా అన్నారు. వీరు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్రను గూర్చి ఒక పుస్తకాన్ని వ్రాసారు. ప్రొఫేసర్ కూడ. పైగా పటిష్టమైన క్రైస్తవులు. ఖలీఫా గారు నన్ను ఒక పాత మిత్రుని వలే కలుసుకున్నారు అని భావోద్వేగానికి గురైనారు.

అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇమాం గారి ఉపన్యాసం నాకు చాలా నచ్చింది. ఆ ప్రసంగం ద్వారా నాకు ఇస్లాంను గూర్చి అవగాహన పెరిగింది.

నాకు ఈ ప్రసంగం యొక్క అసలైన ప్రతి లభించినప్పుడు దీనిని నేను నా తదుపరి పుస్తకంలో ప్రచురిస్తాను. మరల ఇలా అన్నారు. ఇమాం జమాఅత్ ఎంతో అందమైన విధానంలో, సాధారణ పదాలలో ఈ వ్యాసాన్ని వివరించారు. చదువుకున్న వారు, చదువురాని వారు కూడ చాలా తేలికగా అర్థం చేసుకోగలరు. మరల ఇలా అన్నారు. ఈ ప్రసంగం మానవ అధికారాలను అనుసరించడం, పరస్పరం గౌరవించుకోవడం, సహనంను పాటించడం, గౌరవంగా, మర్యాదగా వ్యవహరించడం, మనోభావాలను గూర్చి ఆలోచించడంను గూర్చి ఆసక్తిని కల్పిస్తుంది. ఈ ప్రసంగం నాకు చాలా బాగా నచ్చింది. మరల ఇలా అన్నారు. మీరు నిజానికి మా అందరిని పరస్పరం గౌరవించుకునే అంశం వైపు ఆహ్వానించారు. వారు అక్కడ కూర్చొని జుమా ప్రసంగాన్ని కూడ విన్నారు. పూర్తిగా ఒక గంటపాటు కూర్చొని ఉన్నారు. ఆ తరువాత వారు ఇలా అన్నారు. నాతో కూడ అన్నారు. నేను ఇలాంటి

జుమా ప్రసంగాన్ని ఇంతకు ముందు ఎన్నడు ఎక్కడ వినలేదు.

ఎలినోయిస్‌కు చెందిన మరొక అతిథురాలు మెలోడి హాల్ గారు ఇలా అన్నారు. నేను ప్రొడెక్ట్ డెవలప్‌మెంట్ మేనజర్‌ను. ఈ కార్యక్రమము చాలా ఆసక్తి కరముగా ఉన్నది. నేను చాలా ముగ్ధురాలినైనాను.

అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు సమాజంలో విద్వేషాలకు చోటు లేదు అని ఇచ్చిన సందేశం చాలా గొప్ప సందేశం. వారిని చూడడం, వారి మాటలను వినడం, చాలా గొప్పగా అనిపించింది. మంచి భావనలను కల్గించాయి. నేను చాలా ఆనందించాను. మన వద్ద ఉన్న ఆయుధం దుఆలతో కూడిన ఆయుధం అని జమాఅత్ ఇమాం గారు తెల్పిన విషయం నాకు ఎంతగానో నచ్చింది.

మరొక అతిథుడు జెఫ్ ఫెండర్ గారు ఇలా అన్నారు. నేను సర్టిఫైడ్ పబ్లిక్ అకౌంటెట్‌ను. పైగా రియల్ ఎస్టేట్ పనులు కూడ చేస్తాను. ఇది నా తొలి అనుభవం. చాలా ప్రభావితున్ని అయ్యాను. ఇక్కడి మస్జిద్ ప్రారంభోత్సవానికి రావడం నా జీవితంలోనే మర్చిపోలేని రోజు. మరల ప్రసంగాన్ని గూర్చి ఇలా అన్నారు. ఈ ప్రసంగం వలన చాలా ప్రభావితుడినైనాను. మీ గురించి చాలా గొప్ప విషయాలు తెలిసాయి. మరల ఇలా అన్నారు. ఈ వాగ్వివాదం అనేది నాకొక నూతన పరిచయం. దీనిని గూర్చి నేను ఇంకా ఎక్కువగా చదివి తెలుసుకుంటాను.

ఇలా ప్రచార మార్గాలు కూడ తెరుసుకుంటాయి.

ఒక హైస్కూల్ టీచర్ మాట్ రెండర్ గారు కూడ వచ్చారు. వారు ఇలా తెలిపారు. జమాఅత్ యొక్క ఇమాం గారు తమ సందేశాన్ని నచ్చజెప్పే విధానం చాలా అబ్బురపర్చింది. ఆ విధానం చాలా బాగుంది. నాలాంటి అనేక మంది ఈ సందేశాన్ని చాలా సులువుగా అర్థం చేసుకోగలరు.

ఎమెర్జెన్సీ సర్విస్‌లో సేవలందిస్తున్న మేరి లోహైల్‌డీబ్రాండ్ గారు కూడ ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. వారు ఇలా అన్నారు. నేను చాలా ప్రభావితురాలిని అయ్యాను. మీ సందేశంలో స్వచ్ఛత కనిపించింది. ఎలాంటి బాధకరమైన అంశం లేకుండెను. అన్ని విధాలుగా నిజాయితితో, నిఖచ్చితముగా ఉన్నది. దీని ద్వారా ప్రతి ఒక్కరి రోజువారి కార్యకలాపాలను అంచనా వేసుకోవచ్చును.

డాక్టర్ జేస్సీ రోడ్రిగజ్ గారు కూడ ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. వీరు బెన్‌టైన్ ప్రాంతంలోని పాఠశాలలకు సుప్రింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వారు ఇలా అన్నారు. జమాఅత్ యొక్క ఇమాం గారి ప్రసంగం పరస్పర ఐక్యతను గూర్చి గలదు. చాలా గొప్ప సందేశం. ప్రతి మతం ఒక ప్రాధాన్యతను కల్గియున్నదని మనమందరం ఏకం కాగలమని వారు తెలిపారు. ఇది చాలా మంచి సందేశం.

మరలఒక స్థానిక హైస్కూల్ ప్రిన్సిఫల్ జేకలివింగ్ స్టోన్ గారు ఇలా తెలిపారు. జమాఅత్ ఇమాం గారి సందేశంలో ఒక ప్రత్యేకమైన ఆకర్షణ గలదు. ప్రత్యేకించి మానవ హక్కులు, మానవ సేవదృకృథం కోసం ప్రయత్నించడం వంటివి చాలా ప్రభావ వంతముగా ఉన్నాయి. మీ నినాదం "అందరిని ప్రేమించు–ఎవ్వరిని ద్వేషించకు " అన్ని మతాల వారిలో, అన్ని జాతుల వారిలో ప్రత్యేకించి జాయిన్ నగరంలో మారుమ్రోగుతుంది. ఈ సందేశపు ఆవశ్యకత చాలా అధికముగా ఉన్నది.

అంటువ్యాధుల తరువాత మా కుటుంబంలో మా విద్యార్థిని విద్యార్థులలో భావపరమైన, ఆర్థికపరమైన పరిస్థితులు చాలా క్షీణించాయి. మనం ఈ సమస్యల నుండి బయట పడుటకు ఈ సందేశపు ఆవశ్యకత చాలా అధికముగా ఉన్నది.

మరొక అతిథులు పాల్గొన్నారు. వారు జాయిన్ మస్జిద్‌యొక్క పునాది కార్యక్రమములో ఒక ఇటుకను కూడ అమర్చినారు. వారు ఇలా అన్నారు. ఈ రోజు చాలా అందమైన రోజు. గత సంవత్సరం ఈ మస్జిద్ పునాది కార్యక్రమములో ఇటుకను అమర్చే భాగ్యాన్ని కూడ నేను పొందాను. ఇలా ఆ మస్జిద్ పూర్తి కావడంను చూసి నేను చాలా ఆనందిస్తున్నాను. మీ మస్జిద్ మా సంఘానికి నమ్మకం మరియు స్నేహపూర్వకమైనదిగా నిలుస్తుందని ఆశిస్తున్నాను.

జాయిన్‌కు చెందిన ముఖ్య పోలీస్ అధికారి ఏరిక్ గారు ఇలా అన్నారు. చాలా మంచి కార్యక్రమము. అందరి వైపు నుండి ప్రేమాభిమానాలు, స్వచ్ఛతలను చూసిన తరువాత చాలా బాగా అనిపించింది. మీరు ఎవరు? ఈ సందేశాన్ని ఎవరు ఇచ్చారు? అని ఎవరు చూడరు. ఒకరు మరొకరిని గూర్చి పట్టించుకుంటున్నారా? లేదా? అని మాత్రమే చూడవలసిన ఆవశ్యకత ఉన్నది. చాలా మంచి, ఆదర్శవంతమైన సందేశం ఇది.

మరొక అతిథురాలు జెన్నిఫర్ గారు ఇలా అన్నారు. ఒకవేళ మీ జమాఅత్ యొక్క విధానాలను గూర్చి మాట్లాడదలచినచో అవన్నియు చాలా ఉన్నతముగా ఉన్నాయి. మీరు జాయిన్ నగరంలో పాదం మోపినప్పుడు ప్రతి పాత భవనంపై మీ నినాదం " అందరిని ప్రేమించు – ఎవ్వరిని ద్వేషించకు" కనిపిస్తుంది. ఈ నినాదం మీతో పాటుగా మారుమ్రోగుతుంది. ఈ నినాదం కూడ మీతోనే ఉంటుంది. ఇదే జాయిన్ నగరపు నిజమైన స్ఫూర్తి.

మరొక అతిథురాలు చేర్రినీల్ గారు కూడ పాల్గొన్నారు. వీరు జాయిన్ నగరపు సూపర్వేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వారు ఇలా అన్నారు. నిర్వాహణను చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను. మీరు మీ లక్ష్యాన్ని సాధించినందునకు నేను చాలా ఆనందిస్తున్నాను.

మరొక అతిథుడు ఇలా అన్నారు. లక్షలాది మందికి దిశానిర్దేశం చేయునట్టి మరియు ప్రజలను ఏకం చేయునట్టి మీలాంటి గొప్ప మార్గదర్శకులు మా మధ్యలో ఉన్నారని తెలుసుకోని నేను చాలా ఆనందిస్తున్నాను. పైగా మీరు మనం అందరం సమానమే, ప్రతి ధర్మానికి ప్రాధాన్యత ఉన్నది అనే అంశంను గూర్చి తెలిపారు. ఈ సందేశం చాలా గొప్పది. చాలా ప్రభావితమైనది.

మరొక అతిథురాలు గ్లోరియా గారు ఇలా అన్నారు. జాయిన్ చరిత్ర చాలా విషయాలను నేర్పింది. నేను ఇక్కడే ఉంటాను, కాని ఇక్కడి అనేక అంశాలను గూర్చి నాకు ఎలాంటి అవగాహన లేదు. మరొక అతిథుడు ఇలా అన్నారు. నేను ఆ కార్యక్రమము నుండి చాలా ఆనందాన్ని ఆస్వాదించాను. ఈ సందేశం నన్ను చాలా ప్రాభావితం చేసింది. మీ నినాదం "అందరిని ప్రేమించు – ఎవ్వరిని ద్వేషించకు " ను గూర్చి తెలుసుకున్నాను. కాని మిమ్ములను ప్రత్యక్షముగా చూసిన తరువాత నా నమ్మకం ఇంకా పెరిగింది.

నన్ను చాలా అంశాలు ప్రభావితం చేశాయి. మరల ఇలా అన్నారు. జమాఅత్ యొక్క ఇమాం గారు ఖుర్ఆన్ మజీద్ ఒక్కటే అన్ని మతాలను రక్షిస్తుందని తెలిపారు. ఈ విషయాన్ని నేను మొదటిసారిగా విన్నాను. గతంలో ఎన్నడు నేను ఈ విషయాన్ని వినలేదు.

మరల ఒక ఇండియన్ ప్రొఫేసర్ శోబాన శంకర్ గారు ఇలా అన్నారు. వారితో భేటి కూడ జరిగింది. స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ న్యూయార్క్‌కు చెందిన ప్రొఫేసర్ గా బాధ్యతలు చేపట్టుచున్నారు. వీరు అబ్దుస్సలాం రిసర్చ్ సెంటర్ ఇటలీ లో కూడ పరిశోధనలు చేశారు. కొంత కాలం వీరు ఘానాలో కూడ ఉన్నారు. వారు ఇలా తెలిపారు. మీరు ఘానాలో ఉన్నారు. మీ ప్రయత్నం నేటికి సజీవంగా ఉన్నది. ఈ విషయాన్ని వారు వేరొక సందర్భములో అన్నారు. ప్రొఫేసర్ ఇలా అన్నారు. ఆఫ్రికాలో వీరు అనేక మంది ప్రొఫేసర్‌లతో మాట్లాడినారు. వారందరు అహ్మదియ్య బాలికల పాఠశాలలో విద్యను అభ్యసించినవారే. విద్యార్థునిల కోసం ఇది చాలా మంచి పాఠశాల. ఆఫ్రికాలో జమాఅత్ అందించిన విద్యాపరమైన సేవలను, చారిత్రాత్మక ఘట్టాలను వీరు ప్రపంచం ముందుకు తీసుకరావడానికి ప్రయత్నిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికన్ అహ్మదీయులపై ఒక పుస్తకాన్నే వ్రాయాలను కున్నారు. ప్రొఫేసర్ ఇలా అన్నారు. ప్రాంతీయ భాషను అర్థం చేసుకోవడం మరియు అనువాదించడం వంటి కార్యక్రమాలలో జమాఅత్ సహాయం కావాలని కోరినారు. మొత్తానికి నేను వారితో ఇలా అన్నాను. మీకు ఎక్కడ ఎలాంటి అవసరం ఉన్నా ఇన్షా అల్లాహ్ మేము సహాయం అందిస్తాము. వారితో నేను కేవలం ఘానాయే గాకుండా మిగిలిన దేశాలను కూడ మీ పరిశోధనలో చేర్చుకోండి అని కూడ తెలిపాను.

మరల డెల్లాస్‌లో బైతుల్ ఇక్రామ్ మస్జిద్ ప్రారంభోత్సం జరిగింది. ఆ కార్యక్రమములో సుమారు 140 మంది ముస్లిమేతరులు మరియు అహ్మదీయేతర అతిథులు పాల్గొన్నారు. వారిలో కూడ రాజకీయ నాయకులు, డాక్టర్లు, ప్రొఫేసర్‌లు, టీచర్లు, న్యాయవాదులు, ఇంజనీయర్లు, సేక్యూరిటికి చెందిన ప్రతినిధులతో పాటు వివిధ శాఖలకు చెందిన పదవిదారులు కూడ పాల్గొన్నారు.

ఏలన్ నగరపు సిటి కౌన్సిల్ సభ్యులు కారల్ క్లేమన్ షిక్ గారు తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తూ ఇలా అన్నారు. వీరు ఆ నగరపు తాళం చెవిని అందించారు. నేడు మస్జిద్ బైతుల్ ఇక్రామ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా గొప్ప సౌభాగ్యముగా భావిస్తున్నాను. నేను మేయర్ తరుపున మరియు ఏలన్ నగరపు కౌన్సిల్ తరుపున అహ్మదియ్య జమాఅత్‌కు ఈ విజయోత్సవ సందర్భముగా అభినందనలు తెల్పుచున్నాను. మేయర్ రెండు రోజుల క్రితమే నన్ను కలిసాడు. మస్జిద్‌కు వచ్చాడు, నన్ను కలిసాడు. బయటి దేశానికి వెళ్ళుచున్నాను కావున కార్యక్రమములో పాల్గొనలేక పోతున్నాను మన్నించమని అడిగారు. అందుకే పాల్గొన లేకపోతున్నాను. ప్రతినిధిని పంపిస్తాను అని అన్నారు. ఆ మేయర్ చాలా సాన్నిహిత్యంగా ఉండేవారు.

మరల మేయర్ యొక్క ఈ ప్రతినిధి ఇలా అన్నారు. మేము అహ్మదియ్య జమాఅత్ సేవలను కొనియాడుచున్నాము. వారు పేదవారి కొరకు భోజనాన్ని, సహాయార్థుల కోసం దుస్తువులను అందిస్తున్నారు. ఇతర సందర్భాలలో ఈ నగరంలో

ఉన్న ప్రజలకు అన్ని విధాలుగా సహాయాన్ని అందిస్తుంటారు. మరల ఇలా అన్నారు. ఒక శాంతియుత మరియు మానవ సేవా దృక్పథం కల్గియున్న ఒక సంఘం ఈ నగరంలో ఉండడం ఈ నగరం యొక్క అదృష్టంగా చెప్పుకోవచ్చును. ఈ నగరాన్ని తమదిగా చేసుకున్నారు, ఈ నగరంలో అందమైన మస్జిద్‌ను నిర్మించుకున్నారు.

ఈ మస్జిద్ కేవలం ఈ నగరానికే గాకుండా చుట్టు ప్రక్కల ఉన్న వారందరికి కూడ ఆశజ్యోతిగా నిలుస్తుందని నేను ఆశిస్తున్నాను. ఏలన్ నగరం డల్లాస్ నగరానికి ప్రక్కనే గలదు. ప్రస్తుతం ఈ నగరం డల్లాస్ నగరపు భాగంగా భావించబడునట్లు గలదు. చివరిగా వారు మేయర్ తరుపున మరియు ఏలన్ నగరపు కౌన్సిల్ తరుపున ఆ నగరపు తాళం చెవిని బహుకరించారు.

ప్రొఫేసర్ డాక్టర్ రాబర్ట్ హంట్ గారు కార్యక్రమములో పాల్గొన్నారు. వీరు సదరన్ మేథడిస్ట్ యూనివర్సిటి ప్రెంకిస్ స్కూల్ ఆఫ్ థియోలజి లో గ్లొబల్ థియోలజికల్ శాఖలో డైరెక్టర్‌గా కొనసాగుచున్నారు. వారు ఇలా అన్నారు. మీరు మేథోడిస్ట్ యూనివర్సిటి నుండి నన్ను మరియు నా మిత్రులను నేటి చారిత్రత్మాక కార్యక్రమములో పాల్గొనుటకు ఆహ్వానించినందుకు నేను అహ్మదియ్య జమాఅత్ వారికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ఇది మాకు గర్వకారణం. మరల ఇలా అన్నారు. జమాఅత్ పర్యవేక్షకులు, అహ్మదియ్య జమాఅత్ ఇమాం రెండు విశిష్టలను విస్తరింప జేయుటకు అంకితమైపోయారు. ఒకటి మతస్వాతంత్ర్యము. రెండవది వివిధ మతాలతో సంప్రదింపులు జరుపడం.

ఈ రెండు విశిష్టతలకు పరస్పరం చాలా గాఢమైన అనుబంధం గలదు. ఎందుకనగా మతాల మధ్య ఒకవేళ సంభాషణల పరంపర లేనిచో పరస్పరం గౌరవించు కోవడం లేనిచో వేర్పాటు వాదానికి ఆజ్యం లభిస్తుంది. నేను ఈ విషయాన్ని ఎందుకు చెబుతున్నాను అనగా, మత పరంగా అల్పసంఖ్యాకముగా ఉన్నా దేశములో నా సగం యవ్వనం గడిచిపోయింది. మరల ఇలా అన్నారు. చరిత్ర చెప్పిన సాక్ష్యమేమనగా, అహ్మదియ్య జమాఅత్‌పై దౌర్జన్యం చేయడం జరిగింది. ఈ కారణం చేతనే ఈ జమాఅత్ మతస్వాతంత్ర్యమును సాధించు క్రమంలో మొదటి వరుసలో ఉన్నది. కావున మనం ఒకరు మరొకరి మతాన్ని గౌరవించుకుంటూ, విశాల దృక్పథంతో ముందుకు రానిచో వేర్పాటు వాదాన్ని అదుపు చేయలేక పోతాము. విద్వేషపు భావాలను సమాజం నుండి దూరం చేయలేము.

మరల రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యుడు గౌరవనీయులైన మైకెల్ మెక్‌కాల్ గారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెలిపారు. వారు ఇలా అన్నారు. ప్రపంచంలో ఉన్నటు వంటి మూడు మతాలు యూదులు, క్రైస్తవులు, ముసల్మానులు హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాంతో తమ చారిత్రత్మాక అనుబంధాన్ని జోడిస్తాయి. మరల వారు ఇలా అన్నారు. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాంతో అనుబంధాన్ని జోడించుకున్న ఈ మూడు మతాలు శాంతి సామరస్యతలతో ఉండవచ్చునని మీరు అభిప్రాయ పడుచున్నారు. ఈ విషయంలో అహ్మదియ్య జమాఅత్‌ను మించి మరెవరికి అనుభవం ఉంటుంది?. మరల ఇలా అన్నారు. జమాఅత్ ఇమాంతో హజ్రత్ ఈసా అలైహిస్సలాం మరియు అహ్మదియ్య జమాఅత్ యొక్క బోధనల విషయంలో నూతన గ్రంథము మరియు ఇంజీల్‌ను గూర్చి సంభాషించే అవకాశం నాకు లభించింది. వారితో సంభాషణల పర్వం కొనసాగింది. మరియు మసీహ్ హిందుస్తాన్‌లో అనే పుస్తకం కూడ వారి వద్ద ఉన్నది. వారు ఇలా అన్నారు. నేను సగం పుస్తకాన్ని చదివాను, ఇంకా చదువుచున్నాను. చాలా ఆసక్తికరంగా ఉన్నది. ఇంకా పరిశోధనలు చేస్తాను. ఇలా అన్నారు. ఈ పుస్తకం ద్వారా హజ్రత్ ఈసా అలైహిస్సలాంను గూర్చిన అనేక క్రొత్త విషయాలు నాకు తెలుస్తున్నాయి. చాలా విద్యావంతులు. మతం పట్ల ఆసక్తి కూడ కల్గినవారు. మొత్తానికి వారు ఇలా అన్నారు. నూతన గ్రంథము మరియు ఇంజీల్‌ను గూర్చి సంభాషించే అవకాశం లభించింది. మనం అహ్మదియ్య జమాఅత్ నుండి శాంతిని, దయాగుణాన్ని, ప్రేమాభిమానాలను గూర్చి చాలా నేర్చుకోవచ్చును అనుటలో ఎలాంటి సంశయం లేదు. నేను కేథలిక్ లో పెరిగి పెద్దవాడినయ్యాను. ఇప్పుడు నేను అమెరికా కాంగ్రెస్‌లో అహ్మదియ్య సంఘానికి చైర్మన్‌గా ఉన్నాను. అనగా మన జమాఅత్ పక్షంలో వాదించే, ప్రశ్నించే వారి సంఘానికి వీరు చైర్మన్‌గా కొనసాగుచున్నారు. మరల ఇలా అన్నారు. ప్రత్యేకించి ప్రపంచంలో శాంతిని స్థాపించడం కోసం, జాతుల మధ్య సమఖ్యతను ఏర్పర్చడం , దౌర్జన్యాన్ని రూపుమాపడం, విద్రోహచర్యలను అంతమొందించడం, పేదరికపు నిర్మూలన, ఆర్థికపరమైన సమానత్వం, అంతర్జాతీయ్య స్థాయిలో మానవ హక్కుల సంరక్షణ, అంతర్జాతీయ్య స్థాయిలో మత సామరస్యతను నెలకొల్పడం కోసం మీరు చేస్తున్న ప్రయత్నాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాము. మరల ఇలా అన్నారు. అనేక మంది అహ్మదియ్య ముసల్మానులను గురిపెట్టి హత్య చేస్తున్నారు. ఇంతటి పీడనం, దౌర్జన్యం కొనసాగుచున్నప్పటికి జమాఅత్ ఇమాం గారు ఇతరులపై ప్రతీకార చర్యలకు పాల్పడవద్దని వారిస్తున్నారు. ఇది చాలా గొప్ప ఆదర్శం.

మరల ఇలా అన్నారు. జమాఅత్ ఇమాం గారు పదే పదే ప్రపంచ అధినాయకులకు నచ్చజెప్పుతూ వస్తున్న విషయమేమనగా, చిరకాలపు శాంతి భద్రతల కోసం న్యాయబద్ధతను పాటించండి. పీడిత జాతుల హక్కుల కోసం ఎలుగెత్తి చాటడం, వంటి మహత్తర కార్యక్రమాలను గూర్చి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. చాలా ఎక్కువగా తమ అభిప్రాయాలను వెల్లడించారు.

మరొక అతిథుడు టామ్ బెర్రి గారు ఇలా అన్నారు. నేను జమాఅత్ యొక్క ఇమాం గారికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. వారి సందేశం, ఆతిథ్యం, పరస్పరం కలిసిమెలసి వ్యవహరించడం వంటివి చాలా గొప్ప అనుభూతినిచ్చాయి. నిశ్చయముగా ఇదొక అనుగ్రహం. మతాన్ని, సిద్ధాంతాన్ని చూడకుండా ఒకరు మరొకరి ప్రయోజనాల కోసం కృషి చేస్తున్నారు. జీవిత విలువలను తెల్పుచున్నారు. జీవితాన్ని గౌరవించాలని తెల్పుచున్నారు. మానవ జాతి పట్ల ప్రేమానురాగాలతో వ్యవహరించాలని తెల్పుచున్నారు. ఇలాంటి సమాజంలో ఒక వ్యక్తికిగాని, ఒక సంస్థకు గాని ఎలాంటి గుత్తాధిపత్యం లేదని చాటిచెబుతున్నారు. అందరు కలిసి మెలసి పని చేయాలి. ఇదే ఖలీఫాగారి సందేశం. ఈ సందేశాన్ని ప్రతి రోజు పడుకోవడానికి ముందు, ఉదయం మేల్కొన్న తరువాత తప్పకుండా గుర్తుచేసుకోవాలి. ఈ సందేశాన్ని వ్యాపింప జేయాలి. ఈ సందేశాన్నే మనం మన పిల్లలకు అందించాలి. ఫలితముగా వారు మనం లేకున్నా ఈ సందేశాన్ని కొనసాగిస్తుంటారు. నేనుమరొకసారి మీకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

మరల ఒక ముసల్మాను అతిథుడు సుల్తాన్ చౌద్రీ గారు పాల్గొన్నారు. వారు ఇలా అన్నారు. జమాఅత్ యొక్క ఇమాం గారు ప్రపంచం మొత్తానికి శాంతితో కూడిన సందేశాన్ని ఇచ్చారు. నా దృష్టిలో ఇది చాలా గొప్ప సందేశం. ఈ సందేశం నేటికాలానికి చాలా ముఖ్యమని నేను భావిస్తున్నాను. ఈ దేశాన్ని ఆధీనపర్చుకుంటారు అని ముసల్మానుల పట్ల ఉన్న వీరి భయాన్ని పారద్రోలవలెను.

వారు చాలా స్పష్టముగా తెలిపిన విషయమేమనగా ముసల్మానులను అంతం చేయాలని ఎలాంటి కుట్రలు జరుగడం లేదు కావున ముసల్మానులు ఎలాంటి యుద్ధం కోసం తొందరపడవలసిన అవసరం లేదు.

నార్త్ ప్రెస్‌బెటేరియన్ చర్చ్‌కు చెందిన ఒక అతిథురాలు బెవెర్లి మేకార్డ్ గారు ఇలా అన్నారు. ఖలీఫాను చూసిన తరువాత, వారి ప్రసంగాన్ని విన్న తరువాత చాలా మనశ్శాంతి లభించింది. ప్రపంచ శాంతి కోసం ఇంతగా ప్రయత్నించే మరొకరిని నేను ఇప్పటి వరకు చూడలేదు. చాలా మంచి భావన కల్గింది. ఒకవేళ ప్రజలు తమ స్వార్థం, పొరుగువారిపై ఆధిపత్యం చేలాయించడం లేదా ఇతరుల ప్రాంతాన్ని ఆక్రమించుకోవడం, ఇతరులపై దౌర్జన్యం చేయుటకు బదులుగా ఈ సందేశాన్ని విని, ఆచరించినచో ప్రపంచంలో శాంతి స్థాపన జరుగుతుంది. శాంతిని పెంపొదించు ప్రసంగాలను మనం ఇంకా విన్నచో ఎంత బాగుండునో, ఎల్లప్పుడు శాంతియుతముగా జీవించాలని, అందుకు అనుగుణముగా నడుచుకోవాలని ప్రజలకు గుర్తు చేస్తుండాలి.

కోలన్ కౌంటి ప్రాంత పోలీస్ శాఖకు చెందిన ఒక అధికారి లేరాయ్ గారు కూడ పాల్గొన్నారు. వారు ఇలా అన్నారు. ఇది చాలా ఆసక్తి కరమైన కార్యక్రమము. దీని ద్వారా నేను చాలా నేర్చుకున్నాను. అహ్మదియ్య ముస్లిం కమ్యూనిటి వారు నిజానికి ఒక గొప్ప కార్యమును చేపట్టినారు.

మరల ఒక ముసల్మాను అతిథులు డాక్టర్ హలీముర్రహ్మాన్ గారు ఇలా అన్నారు. నిజంగా నమ్మలేక పోతున్నాను. కార్యక్రమము, నిర్వాహణ, ఆతిథ్యం, సభా ప్రాగణం అన్ని నాకు చాలా బాగా నచ్చాయి. ఇలా అన్నారు. జమాఅత్ సభ్యులు ఇచ్చిన గౌరవానికి నేను అర్హుడిని కాదు. ఈ కార్యక్రమాలను చూసి, మీరు నాకు ఇచ్చిన గౌరవాన్ని చూసి నాకు కన్నీళ్ళు కారాయి. చాలా ఉన్నతమైన వ్యక్తుల మధ్య సమయాన్ని వెచ్చించుటకు అవకాశం లభించింది. ఇస్లాం యొక్క నిజమైన బోధనలకు అనుగుణముగా నడుచువారే నిజమైన మానవులు అనబడుతారు. ఇక్కడ కూర్చొని మాట్లాడుతుంటారు, కాని పాకిస్తాన్‌కు వెళ్ళినచో మౌల్వీలు వదిలిపెట్టరు.

మరొక అతిథి ఎబ్బికిర్కేండల్ గారు ఇలా అన్నారు. మా ప్రార్థనలకు భిన్నమైన ప్రార్థనల విధానం ఉన్నటు వంటి మతాన్ని నేను చూస్తున్నాను. కాని

**<u>నూరుల్ ఇస్లాం శాఖ:</u>**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

మనం సిద్ధాంతాలు మాత్రం ఒకే విధముగా ఉన్నాయి. నా కోసం ఇదొక నూతన అనుభూతి. నాకు ఇదొక గౌరవంగా భావిస్తున్నాను. జమాఅత్ ఇమాం గారు మతపరమైన మార్గదర్శకులైనప్పటికి అధికారాలను గూర్చి మాట్లాడుచున్నారు. అన్ని వర్గాల వారిని తమలో మమేకం చేసుకోవాలని కూడ చూసిస్తున్నారు. మరల ఇలా అన్నారు. ఇక్కడికి వచ్చిన తరువాత నాకు దేవుడు ఉన్నాడనే భావన కల్గుతుంది. సిద్ధాంతాలను ప్రక్కన పెట్టినచో ఎక్కడైతే దేవుని భక్తిభావాలు కల్గుతాయో ఆ ప్రాంతంలో శాంతి, సామరస్యతతో కూడిన వాతవరణం లభిస్తుంది. నేడు ఈ చోట మతాలకు, జాతులకు, వర్గాలకు అతీతముగా ఆ అనుభూతి లభిస్తుంది. ఈ భావనలనే నేడు అన్ని కమ్యూనిటిలకు అవసరమున్నాయి.

మరొక మహిళ అతిథురాలు విక్టోరియా గారు ఇలా అన్నారు: ఈ కార్యక్రమములో జమాఅత్ యొక్క ఇమాం గారి ప్రసంగమే అన్నిటికన్న ఎక్కువ ప్రత్యేకతను సంతరించుకున్నది. వివిధ మతస్థులమైనప్పటికి, వివిధ సిద్ధాంతాలను కల్గియున్నప్పటికి మనం ఏ విధముగా ఒకరం మరొకరితో కలిసిమెలసి ఉండవచ్చునో తెలిపారు.

నా దృష్టిలో ఈ అంశం నేడు ఆధ్యాత్మిక ప్రపంచంలో ఒక అత్యున్నత స్థాయిని కల్గియున్నదిగా కనిపిస్తుంది. ఒకరిని ఇంతటి వివేకంతో, ఇంతటి నేర్పుతో ఈ అంశాన్ని గూర్చి సంభాషించడంను చూసి సంతోషం కల్గుతుంది. తమ తమ మతపరమైన సిద్ధాంతాలు భిన్నముగా ఉన్నప్పటికి మానవ జాతి మొత్తం ఒకరితో మరొకరు ముడిపడి ఉండవచ్చునని తెలిపారు. అదే విధముగా ఏ విధముగా మనం ఇతరుల మనోభావాలను గౌరవిస్తూ పరస్పరం సు:ఖ శాంతులతో ఉండవచ్చునో కూడ తెలిపారు.

మరొక మహిళ అతిథురాలు మేరి మెక్‌డెర్‌మెట్ గారు ఇలా అన్నారు. వీరు డెల్లాస్ మస్జిద్ ప్రక్కన ఉన్నటు వంటి మన పొరుగువారు. వీరికి చాలా పెద్ద మొత్తంలో భూమి ఉన్నది. వీరు పార్కింగ్ కోసం తమ భూమిని కూడ ఇచ్చారు. ఇలా అన్నారు. నేను ఈ కార్యక్రమము కోసం నా భూమిని ఇచ్చినప్పుడు కల్గిన ఆనందం మరే ఇతర కార్యక్రమాలకు ఇచ్చినప్పుడు కల్గలేదు. ఎంతో మంచి స్వభావం గలవారు, ఉన్నత సుగుణాల గలవారువీరు. తమ భూమిని పార్కింగ్‌కోసం ఇచ్చారు. పార్కింగ్ కోసం చెట్లు లేకుండా, సరి చేసి, సమాంతరంగా చేయించి ఇచ్చారు.

మరొక మహిళ అతిథురాలు బెరలి మెక్‌కోర్డ్ గారు కూడ పాల్గొన్నారు. వీరిని గూర్చినేను ముందు కూడ తెలిపాను. వారు ఇలా అన్నారు. అంతర్జాతీయ్య ధార్మిక మార్గదర్శకుల ప్రసంగాలను వినాలని నాకు చాలా ఆసక్తి ఉంటుంది. వారు ప్రజలను ఎల్లప్పుడు శాంతియొక్క ఆవశ్యకత, పరస్పరం విభేదాల నివారణ మరియు ప్రేమానురాగాల వైపు వారు ఆహ్వానిస్తుంటారు. ఇలాంటి సందేశాలను విన్నచో నాకు చాలా ఆనందం కల్గుతుంది.

వ్యక్తిగతంగా ఈ జమాఅత్ పట్ల నాకు ఎలాంటి భయం లేదు. ఇతరులు కూడ ఎందుకు భయపడుచున్నారో నాకు అర్థం కావడం లేదు. ఎందుకనగా ఈ జమాఅత్ చాలా అభిమానించే జమాఅత్. ఇతరులను గౌరవించేఇ. ఎల్లప్పుడు మానవ సేవ చేయు జమాఅత్. ఒకవేళ ఎవరికైన ఏ విధమైన భయం ఉన్నట్లైయితే వారు ఈ జమాఅత్ చేస్తున్న మానవ సేవలను, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చూసినచో ఆ భయం దూరం అవుతుంది.

మరల జోషుఅ అనే ఒక అతిథుడు ఇలా అన్నారు: నేటి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమములో నన్ను మరియు ఇతర సీనియర్ ఫాద్రిలను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమములో పాల్గొనాలని, ప్రజలతో సంభాషించాలని కోరారు. నేను ఈ విధానాన్ని చాలా గొప్పగా కొనియాడుచున్నాను. ఎంత గొప్పగా వారు వినయంతో, శాంతియుత వాతవరణం, ఐఖ్యత, న్యాయబద్ధత స్థాపన కోసం సంభాషించారు.

వివిధ సాంప్రదాయాలు, పద్ధతులు కల్గిన ప్రజలు కూడ ఉన్నారనే అభిప్రాయం నాకు కల్గింది. కాని వారు కూడ మన జీవితంలో దేవుడు ఉన్నాడని, మానవులందరు పరస్పరం సానుభూతిని కల్గియుండాలని ప్రచారం చేస్తున్నారు. ఎందుకనగా మన ఆచరణల ప్రభావం ఇతరులపై కూడ పడుతుంది. అందుకే ఇలా కలిసి మెలసి కూర్చోవడం, భోజనం చేయడం, మరియు సంభాషించుకోవడం చాలా తప్పనిసరి. మరల ఇలా అన్నారు. నేను నా భార్యకు కూడ ఇక్కడి ఆతిథ్యం చాలా బాగుందని తెలిపాను. ఇక్కడి చేరుకోవడంతోనే ప్రతీది నిర్వాహకులు అందించారు.

అదే విధముగా అక్కడ ఫోర్ట్ వర్త్ అనే ప్రాంతం ఉన్నది. డెల్లాస్ నుండి 50 లేదా 55 మైళ్ళ దూరంలో ఆ ప్రాంతం ఉన్నది. అక్కడికి కూడ వెళ్ళాము.

ఒక చిన్న మస్జిద్ ఉన్నది. అక్కడ కూడ భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమి మూడు ఎకరాల ఇరవై గుంటలు ఉన్నది. భవన నిర్మాణాలు కూడ చాలా పెద్ద ఎత్తున ఉన్నాయి. కాని అక్కడ మస్జిద్ లేదు. నిజానికి భవనాన్ని కొనుగోలు చేశారు. ఆ భూమి నాలుగు ఎకరాల ముప్పై గుంటలు గలదు. మూడు ఎకరాల ఇరవై గుంటలు కాదు. పదమూడు వేల చతురాకారపు ఫీట్ల వైశాల్యంలో ఒక భవనం గలదు. బహుళ ప్రయోజనార్థం కోసం ఒక ప్రాంగణం గలదు. కార్యాలయాలు ఉన్నాయి. లాబీలున్నాయి. మొత్తానికి ఇక్కడ ఒక గోపురం, రెండు మినారులను నిర్మించి ఆ భవనానికి మస్జిద్ రూపాన్ని ఇచ్చే ప్రయత్నం కొనసాగుతుంది. ఇది కూడ చాలా మంచి ప్రాంతం. అక్కడ జమాఅత్ సభ్యులు నమాజ్‌లు కూడ చేస్తున్నారు. మంచి ప్రాంతం. నాకు అక్కడ మఘ్‌రిబ్ మరియు ఇషా నమాజ్‌లను చదువే అవకాశం లభించింది.

మరొక అతిథురాలు ఎబ్బి కిరికెండల్ గారు ఇలా అన్నారు. వీరిని గూర్చి కూడ ముందుగానే తెలిపాను. వీరు ఫోర్ట్‌వర్త్‌లోనే ఉంటారు. డెల్లాస్ మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చారు. ఇలా అన్నారు. జమాఅత్ యొక్క ఇమాం అల్లాహ్ తాలా యొక్క ఆకాంక్ష మేరకు పరస్పరం కలిసి మెలసి పని చేయాలనే సందేశాన్ని చాలా అద్భుతముగా ఇచ్చారు. శాంతియుత వాతవరణం మరియు అణుయుద్ధం నుండి కాపాడుకోవడంను గూర్చి ఇచ్చిన సందేశం నాకొరకు ప్రత్యేకమైనది. ఈ యుద్ధంలో ఎవరు భాగస్వాములైనా కూడ వారు వినాశనం చెందుతారు అనే వారి సందేశం చాలా అద్భుతముగా ఉన్నది.

మరల ఫోర్ట్‌వర్త్‌కు చెందిన ఫస్ట్ యునైటెడ్ మెథోడిస్ట్ చర్చ్‌కు చెందిన ఒక సభ్యుడు పాల్గొన్నారు. వీరు డెల్లాస్ మస్జిద్ ప్రారంభోత్సవంలో కూడ పాల్గొన్నారు. ఇలా అన్నారు. సందేశం చాలా గొప్పగా ఉన్నది. ప్రతి ఒక్కరు ఖలీఫా గారి ఈ స్పష్టమైన సందేశాన్ని తప్పకుండా వినాలి. ఖలీఫా గారి ప్రసంగ విధానం కూడ చాలా అద్భుతముగా ఉన్నది. ప్రసంగాన్ని వింటున్నప్పుడు తెలియని అనుభూతి కల్గింది. నేను మరల ఆ ప్రసంగాన్ని వినాలనుకుంటున్నాను.

మరల హైస్కూల్ మిన్‌స్టరీ స్కూల్‌కు చెందిన ఒక ఉపాధ్యాయురాలు ఇలా అన్నారు: ఖలీఫా గారు తెల్పిన విషయాలలో రెండు విషయాలు నన్ను చాలా ప్రభావితం చేశాయి. మొదటి విషయం సమాజంలో ఇస్లాంను గూర్చి భయాందోళనలు ఉన్నాయని అంగీకరించారు. నేను ఒక ఉపాధ్యాయురాలిగా ఈ భయాన్ని మా పాఠశాల పిల్లలో కూడ అప్పుడప్పుడు చూస్తుంటాను. రెండవ విషయమేమనగా, ఖలీఫా గారు పరమాణు బాంబులను వినియోగించ కూడదని హెచ్చరించారు. ఈ విషయంలో ఖలీఫాగారిని అభినందించవచ్చును. నేడు నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఇలాంటి వివేకవంతమైన సందేశాన్ని విన్నందుకు చాలా సంతృప్తి కల్గింది.

ఇవి కొంత మంది అతిథుల అభిప్రాయాలు. ఇప్పుడు నేను మరికొన్ని విషయాలను, వాటినికి అనుబంధించిన అంశాలను గూర్చి కూడ ఇక్కడ వివరిస్తాను. ఇక్కడి జాయిన్ మస్జిద్‌లో బహుశా మీరు ఎం.టి.ఏలో కూడ చూసి ఉండవచ్చును. డూయితో జరిగిన వాగ్వివాదంను ఆధారం చేసుకొని ఒక ప్రదర్శనను నిర్వహించారు. ఆనాటి పత్రికలలో ప్రచురించిన కథనాలను కత్తిరించి ఆయా పత్రికలను అక్కడ ప్రదర్శించారు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారు మజ్మూఆ ఇష్తిహారాత్ సంపుటి 3లో 32 పత్రికల పేర్లను పొందుపరిచారు. వాటితో పాటు ఇలా వ్రాసారు. " ఇవి మనకు అందిన పత్రికలు, వీటి ద్వారా తెలియునదేమనగా వందలాది పత్రికలలో కూడ ఈ వార్తలు ప్రచురించవచ్చును". కావున జమాఅత్ అహ్మదియ్య అమెరికా వారు ఈ అంశంను ఆధారం చేసుకొని పరిశోధనలు చేయగా, పత్రికలను అన్వేషించగా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారు పేర్కొన్న ఆ 32 పత్రికలు గాకుండా ఇంకా 128 వార్త పత్రికలు లభించాయి. వాటిలో కూడ డూయితో చేసిన వాగ్వివాదంను గూర్చి, చాలెంజ్‌ను గూర్చి ప్రచురించారు. ఆ విధముగా ఆ

| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

కాలంలోనే మొత్తం 160 వార్త పత్రికలలో ప్రచురించడం జరిగింది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో అమెరికాలో 160 వార్త పత్రికలలో ఈ చాలెంజ్‌ను గూర్చి ప్రచురించారు. వాటినన్నింటిని డిజిటల్ రూపంలో మస్జిద్ ఫతహ్ అజీం ప్రక్కన నిర్వహించిన ప్రదర్శన శాలలో పొందు పరిచారు. ప్రజలు కూడ వాటిని సందర్శించారు.

మరల జాయిన్ మస్జిద్ ప్రారంభోత్సవంను గూర్చి ప్రపంచం కూడ వార్తలను విస్తరింపజేసింది. అమెరికన్ న్యూస్ ఏజన్సీస్ అసోసియేటెడ్ ప్రెస్ వారు నా జాయిన్ నగర పర్యటనను మరియు మస్జిద్ ఫతహ్ అజీం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని వార్తా కథనాలను ప్రచురించారు. ఆ వార్త కథనానికి

Two prophets, century old prayer duel inspire Zion mosque అనే శీర్షికను పెట్టారు. అనగా జాయిన్ మస్జిద్‌కు పునాది ఇద్దరు ప్రవక్తల మధ్య ఒక శతాబ్దం క్రితం జరిగిన వాగ్వివాదం. ఈ మీడియా అవుట్‌లైట్స్ వెబ్‌సైట్ ప్రకారం సుమారు ప్రపంచపు సగం ప్రజలు ఈ పత్రికకు పాఠకులుగా ఉన్నారు. ఈ కథనము ప్రపంచపు 13 దేశాలలో కలిపి 412 పత్రికలలో అవుట్‌లైట్స్‌లో ప్రచురించబడింది. వీటిలో వాషింగ్‌టన్ పోస్ట్, ఏబిసి న్యూస్, ట్యోరొంటో స్టార్, ది హిల్, మరికొన్ని ప్రముఖ పత్రికలు కూడ ఉన్నాయి. ఈ కథనము అసోసియేటడ్ ప్రెస్‌కు చెందిన మొదటి 10 కథనాలలో ఒకటిగా పరిగణించబడింది. దీనిపై శ్రద్ధచూపడం లేదని కాదు, ప్రత్యేకమైన కథనములో ఒకటిగా గుర్తింపు పొందినది. ఆ కథనములో ఇలా పేర్కొన్నారు. జాయిన్‌లో 115 సంవత్సరాల క్రితం ఒక మహాద్భుతం చోటు చేసుకున్నది. ప్రపంచానికి చెందిన లక్షలాది మంది అహ్మదీయ్యా ముసల్మానులు ఈ అద్భుతాన్ని విశ్వసించుతారు. షికాగోకు 40మైళ్ళ దూరంలో మిషిగన్ నది ఒడ్డున ఉన్నటు వంటి ఈ చిన్న నగరానికి అహ్మదీయులు చాలా ప్రత్యేకమైన ధార్మిక ప్రాధాన్యతనిస్తుంటారు. ఒక శతాబ్దానికి పూర్వం జరిగిన చాలెంజ్ మరియు భవిష్యవాణిల ద్వారా అహ్మదియ్య జమాఅత్ సభ్యులకు ఈ నగరం పట్ల ఆసక్తి పెరిగింది. ఈ జాయిన్ నగరానికి మసీహ్ సామ్రాజ్య పాలన అనే పేరుతో జాన్ అలెగ్జెండర్ డూయి 1900వ సంవత్సరంలో పునాది వేశాడు. అతడు ఒక మత ప్రచారకుడిగా, మొదటి బాప్టిస్టుగా కొనసాగేవాడు. అహ్మదీయుల అభిమతం మేరకు వారి స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారు డూయి ఇస్లాంకు వ్యతిరేకముగా చేస్తున్న దూషణలకు, దాడులకు సమాధానాలను ఇస్తూ ఇస్లాంను కాపాడినారు. కేవలం దుఆ అనే ఆయుధంతోనే డూయికి ఈ మతపరమైన యుద్ధంలో ఓడించారు. నేటి జాయిన్ నగరంలో నివసించుతున్న ప్రజలలో ఎవరికి కూడ ఆ పూర్వకాలపు ఆధ్యాత్మిక యుద్ధంను గూర్చిన అవగాహన లేదు. కాని ఈ ఆధ్యాత్మిక యుద్ధం ఈ జాయిన్ నగరంతో అహ్మదీయులకు ఒక చెరగని అనుబంధాన్ని ఏర్పర్చింది. ప్రపంచ అహ్మదీయ్యా ముసల్మానులందరు గత శతాబ్దాపు గడిచిన అద్భుతాన్ని గుర్తుచేసు కోవడానికి ఈ నగరంలో ఏకమయ్యారు. మరల ఈ కథనములో ఇలా వ్రాసారు. డూయిని గూర్చి అతని చరిత్రను గూర్చి వారు చాలా చారిత్రాత్మక విషయాలను వెల్లడించారు. మరల ఇలా వ్రాసారు. అహ్మదీయుల అభిమతం ప్రకారం వారి స్థాపకులు 1835లో జన్మించారు. వారు సంస్కర్త అని, వారి అవతరణను గూర్చి ఇస్లాం స్థాపకులు శుభవార్తను అందించారని కూడ తెలిపారు. మిర్జా గులాం అహ్మద్ (అ) గారు హజ్రత్ ఈసా (అ) గారి ప్రతిరూపంలో అవతరించారని, ఇది ఈసా (అ) గారి రెండవ రాకడ అని కూడ విశ్వసించుతారు. ఇవియే గాకుండా కెనడాలో కూడ జాయిన్ పర్యటనను గూర్చి, మస్జిద్ ఫతహ్ అజీం ప్రారంభోత్సవంను గూర్చి చాలా విశృత స్థాయిలో ప్రసారాలు చేశారు.

కెనడాలో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన 9 ప్రముఖ వార్త పత్రికలు, 6 ఆన్‌లైన్ పబ్లికేషన్స్ మరియు ఒక రేడియో స్టేషన్ ద్వారా జాయిన్ పర్యటనను గూర్చి ప్రచారం జరిగింది. కెనడాలో 8లక్షల 57వేల మంది వరకు సందేశం అందినది. అమెరికా కెనడాలో కాకుండా యు.కే, యూనాన్, సెరలేవన్, తైవాన్ ఇండియా, హాంకాంగ్, పీరో ఫలపేయిన్, సౌత్ ఆఫ్రికా, తంజానియా మరియు వెత్ అనే పేరు గల ఆన్‌లైన్ పత్రికలు కూడ వార్తలను ప్రసారం చేశాయి.

అమెరికన్ న్యూస్ ఏజన్సీస్ అసోసియేటడ్ ప్రెస్ తయారు చేసిన వార్తను అమెరికాకు చెందిన 200ల పత్రికలలో ప్రచురించారు. అదే విధముగా 176 ఆన్‌లైన్ పత్రికలలో కూడ ప్రచురించారు.

ఇవియేగాకుండా ఎం.టి.ఏ ఆఫ్రికా కూడ ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసింది. జాయిన్ మరియు డెల్లాస్‌లోని కార్యక్రమాలలో నేను చేసిన ప్రసంగాలను గేంబియా నేష్నల్ టీ.వి చానల్ , సేరలేవన్ నేష్నల్ టీ.వి చానల్, సేనిగల్ టీ.వి లు ప్రత్యక్ష ప్రసారాలు చేశారు. ఆయా ప్రసారాలను లక్షలాది మంది వీక్షించారు. ఇలా వ్రాసారు. జాయిన్‌లో మస్జిద్ ఫతహ్ అజీం ప్రారంభోత్సవ కార్యక్రమానికి అరగంట ముందు నుండే మా స్టూడియోలో ప్రత్యేక్ష ప్రసారాలు ప్రారంభించారు. వాటి ద్వారా ప్రాంతీయ భాషలలో అలెగ్జండర్ డూయిని గూర్చి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి భవిష్యవాణి యొక్క పూర్వపరాలను వివరించడం జరిగింది. ఆఫ్రీకా మొత్తం మీద న్యూజ్ రిపోర్ట్ ద్వారా టీ.వి రేడియో, మరియు వార్త పత్రికలలో ప్రసారాలు, ప్రచురణలు కొనసాగాయి. యుగొండాలో 5 చానేల్స్, మరియు ఘానా, నైజీరియా, లైబీరియా, సేరలేవన్, రవాండాకు చెందిన టీ.వి చానల్స్‌లో కూడ ఈ వార్తలు మరియు నివేధికలు ప్రచురించబడ్డాయి.

సేరలెవన్ అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: వారి 20 సంవత్సరాల పూర్వపు మిత్రుడు ఒకరు ఈ సంవత్సరం జల్సా సాలాన యు.కే సమయంలో బైఅత్ చేశారు. వారు జాయిన్ కార్యక్రమాన్ని చూసిన తరువాత ఇలా అన్నారు. ఏ రోజున నేను బైఅత్ చేశానో ఆ రోజు రాత్రి నేను బైఅత్ ఎందుకు ఇంత ఆలస్యం గా చేశాను అని విచారించాను. కాని నేను నిజాన్ని చెప్పదలచినచో ఏ రోజునా నేను జాయిన్ మస్జిద్ కార్యక్రమాన్ని చూశానో ఆ రోజున నేను ఒకవేళ అమీర్ గారు నాకు అలెగ్జెండర్ డూయికి చెందిన ఘటనను గూర్చి నాకు తెలిపినచో నేను 20 సంవత్సరాల క్రితమే బైఅత్ చేసేవాడిని అని నాతోనే అనుకున్నాను.

నేను ఎన్నడు కూడ ఏ ధార్మిక ఘట్టానికి ఇంతగా చలించలేదు. కాని జాయిన్ భవిష్యవాణిని విన్న తరువాత చలించిపోయా. నేను ఆ కాలపు అన్నిటి కంటే గొప్ప చాలెంజ్‌ను చూశాను.

అన్నిటికన్న ముఖ్యమైన విషయమేమనగా, ఈ ఘటన మన కాలంలో పశ్చిమ దేశాల మీడియా అన్ని రకాలుగా పరీక్షించి, నిర్ధారించిన తరువాత ప్రసారాలు చేశారు. హజ్రత్ ఇమాం మహ్దీ గారు భవిష్యత్తును గూర్చి వారు ఎక్కడైతే అల్లాహ్ తాలా తీర్మాణం చేస్తాడో నిజంగా అక్కడే ఉన్నట్లుగా, చూసినట్లుగా ఎంత అద్భుతముగా భవిష్యవాణి చేశారు. మరల ఇలా తెలిపారు. మనం ఎప్పుడు అహ్మదీయేతరులకు ప్రచారం చేసిన వారికి మనం జాయిన్ భవిష్యవాణిని గూర్చి తప్పకుండా తెలియజేయాలి అనేది నా అభిప్రాయం. ఎందుకనగా ఇది చాలా ప్రభావవంతమైన భవిష్యవాణి. పైగా ఆధారము గలది. నేను బైఅత్ చేసిన రోజు రాత్రి బహుశా నేను సరైన నిర్ణయమే తీసుకున్నాను అని అనిపించింది. కాని జాయిన్ భవిష్యవాణి తరువాత నేను ప్రశాంతమైన శ్వశను తీసుకున్నాను. అంతేగాకా నేను 20 సంవత్సరాలుగా చేసిన సత్యాన్వేషణ వృధా కాలేదు అని అర్థమైంది. నేను నిశ్చయముగా సరైన నిర్ణయాన్నే తీసుకున్నాను. ఇవియే గాకుండా అక్కడ జరిగిన కార్యక్రమాలు వాషింగ్‌టన్‌లో, మస్జిద్ మేరిలాండ్‌లో ఘానా మరియు సేరలేవన్‌కు చెందిన ప్రయాణాలను గూర్చి సంభాషణలు జరిగాయి. వారి దేశాలకు చెందిన పరిస్థితులను గూర్చికూడ చర్చించుకోవడం జరిగింది. వారితో మంచి భేటి జరిగింది. మరల నూతన అహ్మదీయులతో కూడ భేటి జరిగింది. 45 మందికి పైగా అక్కడికి నూతన అహ్మదీయులు వచ్చారు. పురాతన అమెరికన్ అహ్మదీయులను కూడ అన్వేషించండి అని నేను వారికి బాధ్యతలను అప్పగించాను. వారిలో ఒకరిద్దరిని కూడ వారు అన్వేషించారు. నూతనంగా బైఅత్ చేసినవారిని అక్కడి వారు వ్యతిరేకించారు. అయినా కూడ వారు నిచ్చలముగా ఉన్నారు.

ఒక నూతన అహ్మదీయుడు ఇలా తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తెలిసినప్పుడు వారు చాలా వ్యతిరేకించారు. ఆ తరువాత వారిని వీడి వదిలిపెట్టి వెళ్ళిపోయారు. ఆ తరువాత బంగ్లాదేశ్‌కు చెందిన ఒక అహ్మదదీయుడు ఇలా తెలిపారు. నాకు మురబ్బిగారు ఎంతో సమయాన్ని కేటాయించి ఎంతో ఓర్పుతో నాకు నచ్చజెప్పారు. ఇప్పుడు నాకు వాస్తవం తెలిసింది. ఆ తరువాత వారు చాలా భావోద్వేగంతో మిగిలిన నూతన అహ్మదీయులతో ఇలా అన్నారు. నేను ఇస్లాంను, అహ్మదియ్యత్‌ను ఇప్పుడే అర్థం చేసుకున్నాను. నిజమైన ఇస్లాం ఇదే అని నేను మీకు తెల్పుచున్నాను. కావున మీరు ఎన్నడు అహ్మదియ్యత్‌ను విడిచిపెట్టకూడదు.

మరొక నూతన అమెరికన్ అహ్మదీయుడు క్రిష్టోపర్ ఇలా అన్నారు. వీరు క్రైస్తవం నుండి అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. వారు బైఅత్ కోసం అభ్యర్థించారు. కావున వారి బైఅత్ కూడ పూర్తి అయింది. వారి బైఅత్ కార్యక్రమం కూడ అక్కడి వారిపై చాలా మంచి ప్రభావాన్ని చూపింది. అక్కడ ఉన్నటు వంటి పురాతన అహ్మదీయులు లేదా చాలా మంది నూతన ప్రజలు పాకిస్తాన్‌కు చెందినవారు అనేక దేశాలను తిరుగుతూ అక్కడికి చేరుకున్నారు. వారికి కూడ బైఅత్ చేయు భాగ్యము లభించింది. అందువలన వారిలో కూడ చాలా భావోద్వేకం కల్గింది.

మొత్తానికి అల్లాహ్ తాలా అనుగ్రహం వలన పూర్తి స్థాయిలో అల్లాహ్ తాలా ఈ పర్యటనను అన్ని విధాలుగా విజయవంతం చేశాడు. అనుగ్రహించాడు. అల్లాహ్ తాలా ఇక ముందు కూడ ఇలాగే అనుగ్రహించుగాకా! ఆమీన్.

## సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి హాలెండ్ మరియు జర్మనీ పర్యటనల వివరాలుహుజూర్ గారి పదాలలో:

ప్రతి ప్రయాణములో అల్లాహ్ తాలా తన సహాయ, శక్తి సంకేతములను చూపుచున్నాడు. కొన్ని జమాఅత్ పలు కార్యక్రమాలను నిర్వహించుటలో అనుభవము కలిగియుండవని కొన్ని సార్లు కలత కలుగను. జమాఅత్ స్వంత కార్యక్రమాలు కానటువంటి పలు కార్యక్రమాలను కూడ నిర్వహించును. ఇతరులతో కలిసి యుండును. ఇతరులతో కలిసిన కార్యక్రమాలను వారి సాధనముల ద్వారా ప్రచారము కూడ చేయవలసివచ్చునను విషయము విధితమే. కనుక జమాఅత్ వ్యతిరేకులు ఏదైనా కుట్ర పన్ని ఆటంకము కలిగించవచ్చునని ఆందోళన కూడ కలుగును. మరో విషయమేమనగా ఏదో ఒక రకంగా కార్యక్రమము స్థాయికి తగ్గట్లు లేనిచో శత్రువులు అవహేళన చేయుదురు. సారాంశమేమనగా అనేక విధాలుగా ఆందోళన ఏర్పడును. అల్లాహ్ తఆలా తన సహాయ, సహకార దృశ్యములను చూపుచున్న విషయమునకు మనము కృతజ్ఞతలు తెలుపలేము. ఆ దృశ్యములను చూచి మానవుడు ఆశ్చర్యపడును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా వాగ్దానములు ప్రతి సారి ఒక క్రొత్త రంగు చూపును. అవి కార్యక్రమమును ఎలా తీర్చిదిద్దునగా మనము ఆలోచనలో పడిపోవుదుము. నిర్వహకులు కూడ మనము ఇంత మంచి కార్యక్రమము నిర్వహించినామా అని ఆలోచనలో పడిపోవుదురు. దీనిని ఇతరులు ఇంతగా ప్రశంసించుచున్నారు. కేవలము బాహ్య ప్రశంసయే కాదు, ఇతరుల, అతిథుల, వచ్చిన అతిథుల భావములు హృదయపూర్వకముగా వెలువడును. వారు తెలుపుచున్న విషయములు వారి హృదయము నుండి వెలువడుచున్నవని వారి కనులు తెలుపును, వారి ముఖములు సూచించును. ఈ విషయములను చూచి అల్లాహ్ తఆలా కప్పిపుచ్చి కార్యక్రమమును విజయవంతము చేసినాడని మానవుడు మరల దైవ ప్రశంసలతో మునిగి తేలును.

కొద్ది రోజుల క్రితం నేను హాలేండ్, జర్మని పర్యటనలో యుంటిని. అల్లాహ్ తఆలా కృపానుసారము జర్మనిలో ఎంతో అనుభవపూర్వక జమాఅత్ యున్నది. అక్కడ జమాఅత్ సభ్యులకు ప్రతి శ్రేణితో సంబంధములు గలవు. మీడియాతో వారికి మంచి పరిచయం గలదు. చాలా విస్తృతమైన కవరేజ్ ఇచ్చును. కొన్ని దిన పత్రికలు లేదా ఇతర మీడియా జమాఅత్ అభివృద్ధిని చూచి జమాఅత్ గురించి ప్రతికూల వార్తలు కూడ వ్రాయును. ఆసియా సంతతికి చెందిన పలువురు రాజకీయ నాయకులు చౌక ఖ్యాతి కొరకు జమాఅత్‌నకు వ్యతిరేకంగా అడపా దడపా కార్యక్రమాలు చేపడుదురు. కాని సాధారణముగా జర్మని రాజకీయ నాయకులు, విద్యావంతుల శ్రేణి కూడ, జర్మని ప్రజలు కూడ ఏదో ఒక రకంగా జమాఅత్ గురించి తెలిసినవారు జమాఅత్ పట్ల సదభిప్రాయములే కలిగియుందురు. అందుకే వారికి ఇస్లాం నిజమైన చిత్రము కనిపించుచున్నది. జర్మనిలో వివిధ కార్యక్రమాలు చేపట్టి అహ్మదీయులు చేయుచున్న కార్యక్రమాల వలన ఇస్లాం, అహ్మదియ్యత్ పరిచయమునకు ఒక కారణమగుచున్నది. కొన్ని సార్లు జమాఅతేతర కార్యక్రమాలు కూడ జరుగును. కాని హాలేండ్‌లో జమాఅత్ కూడ చిన్నదే. మీడియా ద్వారా ఇస్లాం, అహ్మదియ్యత్ పరిచయము విస్తృత రూపంలో అయ్యేంత విధముగా ఇప్పటి వరకు క్రిమాశీలక కృషి కూడ చేయలేదు. జమాఅత్‌ను తెలుసుకునే లేదా జమాఅత్‌ను ఇస్లాం ప్రతినిధిగా భావించేంత స్థాయిలో వారికి పార్లమెంటు సభ్యులతో, విద్యావంతుల శ్రేణితో, రాజకీయ నిపుణులతో సంప్రదింపులు కూడ లేవు. మన కేంద్రమున్న నన్‌స్పీట్ ప్రాంత ఒక పార్లమెంట్ సభ్యునితో 2, 3 సం॥ల క్రితం జమాఅత్ పరిచయమైనది. హాలేండ్‌లోని ఒక సభలో వారు నన్ను కూడ కలిసియుండిరి. అల్లాహ్ తఆలా వారి ద్వారా హాలేండ్ పార్లమెంట్ హాల్‌లో ఒక వేడుకను నిర్వహించే అవకాశము కల్పించెను. ఈ లోక్‌సభ సభ్యులు ఈ రోజులలో హాలేండ్ లోక్ సభ విదేశి వ్యవహారాల కమిటి తాత్కాలిక అధ్యక్షులుగా యుండిరి లేదా యున్నారు. వారి సహకారముతో విదేశి వ్యవహారాల కమిటి లోక్ సభలోని ఒక హాల్‌లో ఒక కార్యక్రమము నిర్వహించెను. ఇలా ఒక కార్యక్రమము నిర్వహించబడుచున్నది. కనుక మీరక్కడికి రాగలరని నాకు అమీర్ గారు వ్రాసిరి. జమాఅత్ పరిచయం ఎక్కువ ఆ దేశములో లేనందున ప్రజలు రారు, వచ్చినా అతి కొద్ది మంది యుందురని నేను భావించితిని. హాలేండ్ జమాఅత్ స్థితిని దృష్టి యందుంచుకొన్నచో అల్లాహ్ తఆలా అనుగ్రహముతో నా దృష్టిలో చాలా మంచి వేడుక జరిగినది.

ఈ వేడుకలో 89 మంది మేధావులు పాల్గొన్నారు. వీరిలో డచ్ పార్లమెంట్ సభ్యులతో పాటు స్పెయిన్, ఐర్ల్యాండ్, స్వీడన్, క్రోషియా, మోంటి నెగ్రో, అల్బానియా, ఫ్రాన్స్, స్విట్జర్ల్యాండ్, బెల్జియమ్, జర్మనీ, ఇండియా, ఫిల్పాయిన్, డెన్మార్క్, సైప్రస్‌కు చెందిన పార్లమెంట్ సభ్యులు, అంబాసిడర్లు (ప్రభుత్వ దూతలు), మరికొందరు ఇతర ప్రభుత్వ అధికారులు, ప్రతినిధులు కూడ పాల్గొని యుండిరి. నేను చెప్పినట్లు జర్మనీ జమాఅత్‌నకు అధిక ప్రాంతములలో ఉన్నత స్థాయి వ్యక్తులతో సత్సంబంధములు గలవు. కాని ఇప్పటి వరకు వారు ఈ స్థాయి కార్యక్రమమును నిర్వహించలేక పోయిరి. కార్యక్రమము నిర్వహించక పోవడానికి ఒక కారణము జర్మనీ పెద్ద దేశము కావడం, హాలేండ్ దానిని పోల్చినచో చిన్న దేశం కావడం కూడ కావచ్చును. హాలేండ్ జమాఅత్ వేసిన అడుగు అనగా సత్సంబంధములు, దిన పత్రికలతో సంప్రదింపులు, మీడియాతో సంప్రదింపులు ఇక ముందు కూడ వీటిని మరింత పెంచుతారని, ఇప్పటికి చేసిన కార్యమును అంతిమముగా భావించరని నేను ఆశించుచున్నాను.

పార్లమెంట్ హౌజ్‌లో జరిగిన వేడుకలో ఇస్లాం బోధన, ప్రస్తుత పరిస్థితుల గురించి గల సమస్యలను సంక్షిప్తముగా నేను 18, 20 ని॥ల పాటు ప్రస్తావించితిని. సామాన్యముగా ఇస్లాం బోధన పేరుతో, పవిత్ర ఖుర్ఆన్ పేరుతో ఏమైనా నేను చెప్పగా ప్రజల అనేక ప్రశ్నలకు సమాధానములు లభించినాయని భావింతురు, వ్యక్తపరచుదురు కూడ. కాని ఈ వేడుకలో వివిధ పార్టీలకు చెందిన ముగ్గురు, నలుగురు లోక్ సభ సభ్యులు మేమిప్పుడు ప్రశ్నలు కూడ చేయదలచినామని అనిరి. సంతృప్తి కలుగనిచో సరే ప్రశ్నలు వేయగలరని నేనన్నాను. అందుకు వారు కొన్ని ప్రశ్నలు చేసిరి. ఫలితముగా ఆయా మాటలనే మరల చెప్పడం తప్ప మరేమి లేకుండెను. నవూజుబిల్లాహ్ ఇస్లాం బోధన సరియైనది కాదని నాతో అనిపించదలచిరని లేదా నేనే ఏదో ఒక సందర్భమున అందునని తద్వారా ఇస్లాంను విమర్శించుటకు అవకాశము లభించునని వారు ఆశించినట్లు అనిపించుచుండెను. ఇతర దేశముల నుండి వచ్చిన ఇతర లోక్ సభ సభ్యులు కూడ ఈ విషయమును గ్రహించిరి. ఈ ఒక్కరిద్దరి వ్యవహారము భావ్యము కాదని తరువాత వారు వ్యక్తపరచిరి కూడ. అంతే కాక ఈ కార్యక్రమమును తిలకించుచున్న లేదా అక్కడ కూర్చున్న పలువురు డచ్ నివాసులు కూడ ఈ విషయము పట్ల అసంతృప్తి, తమ పశ్చత్తాపమును వ్యక్తపరచిరి. కాని ఏది ఏమైనప్పటికి దీనితో మనకెలాంటి ఇబ్బంది లేదు. నాకు కోపము కలిగించాలని వారు భావించి యుండవచ్చును. కాని ఇటువంటి సహనము నాకు అధికముగా ఇచ్చినందున ఇది అల్లాహ్ తఆలా అనుగ్రహమే. వారిలో కూడ ఒకరికి ఈ విషయము అర్థమైనట్లు అనిపించినది. ఎందుకనగా నాతో ఫోటో దిగుటకు వచ్చినప్పుడు నా ప్రశ్నలు సరియైనవి కానిచో అందుకు నేను పశ్చత్తాపము కోరుచున్నాని అనిరి. ఈ కార్యక్రమ వివరాలు చాలా సుదీర్ఘమైనవి. ఎమ్.టి.ఎ.పై కూడ మీరు వినియుండవచ్చును. చూచినరు కావచ్చును లేదా చదవండి. ఇప్పుడు ఇదంతా ప్రస్తావించడం అసాధ్యమగును. ఈ కార్యక్రమములో పాల్గొనిన అతిథులు, కార్యక్రమమును వినిన ఇతరులపై ఇస్లాం బోధన గురించి మంచి ప్రభావము పడినది. ఫలానా ప్రశ్నకు ఈ విధముగా సమాధానమిచ్చి యుండినచో బాగుండుననే ఆలోచన కొన్ని సార్లు కలుగును. కాని అల్లాహ్ తఆలా ఏవిధముగా కరుణించెననగా ఇవ్వబడిన సమాధానములే ఇతరులపై మంచి ప్రభావము వేసినవి. ఇటువంటి ప్రశ్నలకు మెరుగైన రీతిలోనే సమాధానములు






ఇచ్చినారని వారు కూడ వ్యక్తపరచిరి. ఇది అల్లాహ్ తఆలా కార్యము. అందుకే అతడు హృదయములను ఆవహించి గౌరవ ప్రభావము వేయును. మానవ ప్రయత్నములు ఏమియు చేయలేవు. ఈ కార్యక్రమము ఏర్పాటగుట స్వయముగా అల్లాహ్ తఆలా అనుగ్రహమే. ఒకరి ప్రయత్నముతో ఇది సంభవించినది లేదా జమాఅత్ కృషితో జరిగినది, ఒక వ్యక్తి ప్రయత్నముతో జరిగినదని హాలేండ్ జమాఅత్ అన్నచో పొరపాటగును. ఇది ఎలా సాధ్యమైనదో మాకు అర్థం కాలేదని వారిలో అనేకులందరుని నేను భావించుచున్నాను. ఈ కార్యక్రమము నిర్వహకులైన పార్లమెంట్ సభ్యులు ఇది ఉన్నత శ్రేణిదనుట గురించి తరువాత మన ఒక అహ్మదీయునితో ఇట్లనిరి. దీని అధిక కవరేజ్ మీడియాలో కావలసియుండెను. వాస్తవానికి మన దృష్టిలో చాలా అయినది. కాని వారి దృష్టిలో ఇంకా కావలసి యుండెను. దేశ ప్రజలకు ఇస్లాం సరియైన బోధన తెలియటకు పత్రికల మొదటి పుట హెడ్డింగ్ కావలసి యుండెను. కావలసినంత కాలేదని, నాకు సంతృప్తి కలుగలేదని వారనిరి.

వారే తమ అభిప్రాయమును వెల్లడించుచు ఇట్లు కూడ అనిరి. ఈ వేడుకను నిర్వహించిన పార్లమెంట్ సభ్యునితో ఇతర పార్లమెంట్ సభ్యులు నీవెలా ఈ వేడుకను నిర్వహించితివని అడిగిరి. (ఇంత చిన్న జమాఅత్ కార్యక్రమము పార్లమెంట్ హౌజ్‌లో ఎలా నిర్వహింతురని స్వపక్షము వారే కాక ఇతరుల దృష్టిలో కూడ ఇది చాలా కష్టతరమైన పని.) హాజరీ కోణంలో, ప్రస్తావించబడిన అంశము పరంగా ఈ వేడుక నా అంచనా కంటే చాలా విజయవంతమైనదని ఈ పార్లమెంట్ సభ్యులు అభిప్రాయపడిరి. ఇంకా ఇట్లనిరి. ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ తమ సందేశమును చాలా ప్రభావిత రూపంలో ఇచ్చినందున ఇప్పుడు దీని గొప్ప ఫలితములు వెలువడును. ఇస్లాం శాంతియుత ముఖమును చూడవలసిన హక్కు హాలేండ్ ప్రజలకు గలదు. వీరికీ సందేశము అవసరమున్నది. ఖలీఫతుల్ మసీహ్‌తో పార్లమెంట్ ఈ వేడుక మొదటి అడుగు. ఇక ముందు మేము ఇటువంటి మరిన్ని కార్యక్రమములను నిర్వహింతుము.

ఇస్లాం నిజమైన బోధన ముఖమును చూపినందుకు ఇతర చాలా గౌ॥ అతిథులు కృతజ్ఞతలు తెలిపిరి. హాలేండ్ మాజీ రక్షణ మంత్రి కూడ ఈ వేడుకలో పాల్గొనిరి. వేడుక తరువాత కూడ నా వద్ద చాలా సమయము వరకు కూర్చొని మాట్లాడిరి. వారు తమ అభిప్రాయములను వ్యక్తపరచుచు ఇట్లనిరి. మీ సందేశముతో ఇస్లాం నిజమైన ముఖము చూచుటకు అవకాశము లభించినది. ప్రజల హృదయము నుండి ఇస్లాం భయము తొలగిపోవుటకు మీరు పదే పదే హాలేండ్ రావలెనని నా కోరిక. పార్లమెంట్ కమిటి ప్రశ్నలకు మీరిచ్చిన సమాధానములు సదభిప్రాయము గల ప్రతి వ్యక్తి కనులు తెరిపించుటకు సరిపోవును.

ఈ వేడుకలో స్పెయిన్ అంబాసిడర్ కూడ వచ్చియుండిరి. వారిట్లనిరి. ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ (అభిప్రాయ స్వేచ్ఛ), సహనము, ఇతర ధర్మముల గౌరవము వంటి సున్నితమైన ప్రశ్నలకు ఇచ్చిన సమాధానములు చాలా చక్కగా యున్నవి. ఓర్పు, మత స్వాతంత్రము, సోదరభావము గురించి ఉపన్యాసములో తెలిపిన ఇస్లాం బోధన మనసుకు అతుక్కుపోవును. మతముల మధ్య సామరస్యము, ప్రపంచ శాంతి కొరకు ఈ విలువను పాటించుట ఎంతో అవసరమైనందున నేను వారిని సమర్థించుచున్నాను.

స్పెయిన్ పార్లమెంట్ సభ్యులు ఇట్లనిరి. మానవత్వము కొరకు శాంతి, స్వాతంత్ర్యము, ప్రాణులందరిని సృష్టించిన దేవునితో ప్రేమ గూర్చి ఆకర్షణీయమైన సందేశమును విని సంతోషము కలిగినది. ఎందుకనగా నేడు ప్రపంచములో యుద్ధము, మతము పేరున చేయబడుచున్న దౌర్జన్యములు రోజు రోజుకు పెరుగుచున్నవి. ఇటువంటి శాంతి సందేశము పట్ల మనము కృతజ్ఞులుగా యుండవలెను. శాంతిని ఆశించు, ధర్మమును పాటించువారు నేడు ఏకము కావలెను. మన మధ్య విరుద్ధమైన విషయముల గురించి పట్టుబట్టే బదులు మన మధ్య సమానమైన విషయముల వైపు మనము దృష్టి సారించవలెను.

మోంటినెగ్రో నుండి కూడ ముగ్గురు వ్యక్తులు వచ్చి యుండిరి. జాతీయ పార్లమెంట్ సభ్యులైన ఒకరు ఇట్లనిరి. ఈ వేడుక జమాఅత్ కొరకు ఒక గొప్ప విజయము. వారి ఇమామ్ ఇస్లాం నిజమైన బోధనను గొప్ప స్థాయిలో ప్రవేశపెట్టిరి. హాలేండ్ పార్లమెంట్ సభ్యుల ప్రశ్నలు అతి క్రూరమైనవి. అయినను వారు నిదర్శనములతో, వాస్తవములతో కూడిన సమాధానములిచ్చిరి. ఆత్మ స్థైర్యము, నిదర్శనముతో ఇమామ్ జమాఅత్ మాట్లాడుతారని ఈ విషయము స్పష్టము చేయును. ప్రమాదకరమైన నేటి సమాజములో ఇటువంటి వేడుకల అవసరము ఎంతో గలదు.

మానవ హక్కుల రక్షణ సమితి ఇద్దరు స్త్రీ సభ్యులు అక్కడ యుండిరి. పార్లమెంట్‌లో ఇచ్చిన ఈ సందేశమును మొత్తం పాలసీ మేకర్స్‌ల వరకు అందించాలని అనిరి.

క్రోషియా నుండి అధికార పార్టి ఒక పార్లమెంట్ సభ్యులు వచ్చి యుండిరి. వారిట్లనిరి. ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ ఎంతో స్పష్టముగా, ప్రభావిత రూపంలో ఇస్లాం బోధనలను ప్రస్తావించిరి. ప్రపంచములో శాంతి స్థాపన కొరకు ఇస్లాం బోధనలు చాలా ప్రభావితమగును. ముస్లిములందరు ఈ బోధనలను సహృదయముతో పాటించినచో ప్రపంచము శాంతికి నిలయమగును. మరల ఇట్లనిరి. (అభిప్రాయ స్వేచ్ఛ) గురించి ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ స్పష్టమైన వైఖరిని తెలిపిరి. అది ఎంతో ప్రభావితమైనది. ప్రత్యేకముగా హోలోకాస్ట్ గురించి పలు దేశములలో యున్న ఆంక్షల పట్ల వారి వైఖరిని బలపరచెను. పాకిస్తాన్‌లో అహ్మదీయులపై హింసలు జరిగినను అహ్మదియ్య జమాఅత్ అధినేత నేరుగా పాకిస్తాన్‌ను విమర్శించుటలో చాలా జాగ్రత్త వహించిరి. నిజమైన ఇస్లాం బోధనను ముస్లిములు పాటించాలని వారెంతో ప్రభావితముగా ఆదేశించిరి. ఆయుధాలపై ఆంక్షలు, నిధుల అందజేతను నిలిపివేయాలను అభిప్రాయము ఎంతో వాస్తవమైనది. ప్రపంచములోని శక్తివంతమైన దేశములు చిత్తశుద్ధితో, నిజాయితితో ఈ విషయములను పాటించినచో ప్రపంచము శాంతి వైపు తిరిగి వచ్చును.

స్వీడన్ నుండి వచ్చిన పార్లమెంట్ సభ్యులు ఇట్లనిరి. ఉపన్యాసము ఎంతో బాగుండెను. ప్రభావము చేసే విధముగా యుండెను. ధార్మిక నాయకులైన స్థాయిలో అధికారము గల ప్రపంచ నాయకులను కుదిపివేసిరి. ఉపన్యాసములో ఒక సత్యము యుండెను. ఎలాంటి దాగుడుమూతలు లేకుండెను. శాంతి, న్యాయము, సహనము, ప్రేమ, సోదరభావము గురించి ఇమామ్ జమాఅత్ ఎంతో సులభమైన రీతిలో శ్రద్ధ కలిగించుచు ప్రపంచమునకు సందేశమందించిరి.

విదేశి వ్యవహారాల కమిటి సభ్యుల తరపున అభిప్రాయ స్వేచ్ఛ గురించి ప్రశ్నల పట్ల వారి సమాధానములు నిదర్శనములతో, వివేకముతో కూడినవై యుండెనని వారనిరి. యూదులను ప్రస్తావించినను వారు అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ సంజ్ఞ ను అర్థము చేసుకోలేక పోయిరి. యదార్థమేమనగా మా దేశములో నాజీల విత్తనము నాటుట కూడ చట్ట రీత్యా నిషేధించబడెను. నాటినచో శిక్ష, జరిమానా విధింతురు.

అల్బానియా రాజధాని అయిన తరానా నుండి అక్కడి మేయర్ ప్రధాన సలహాదారులు, వారి ప్రభుత్వ ధార్మిక వ్యవహారాల కమిటి యుండును, దాని అధ్యక్షులుగా కూడ యుండిరి. ఇట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ ఇంత గొప్ప స్థాయిలో ఇస్లాం ప్రచారము చేయుచున్నదని నా ఊహలో కూడ లేకుండెను. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఎంతో గొప్ప రీతిలో. ఆసక్తికరమైన విధానములో ఇస్లామీయ బోధనలను ప్రస్తావించిరి.

బౌద్ధ మతము, ఇస్లాం ఇతర ధర్మముల నిపుణులైన ఆమ్‌స్టర్‌డ్యామ్ విశ్వవిద్యాలయ ప్రొ॥ తమ అభిప్రాయములను తెలుపుచు ఇట్లనిరి. ఇస్లాం శాంతియుత బోధనను ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ ఎంత స్పష్టముగా తెలిపిరనగా మా మతసామరస్య (ఇంటర్ ఫెయిత్ డైలాగ్) సభలలో వారు పాల్గొనుట తప్పనిసరి అని నేను భావించుచున్నాను. ఇస్లాం నిజమైన, స్వచ్ఛమైన ముఖము మాకు తెలియుటకు మా వేడుకలలో జమాఅత్ తప్పక పాల్గొనవలెను.

ఇంతే కాక హాలేండ్‌లో నేనున్న 4,5 రోజులలో ప్రతి రోజు ఏదో ఒక పత్రిక, టి.వి. ప్రతినిధులు వచ్చి ఇంటర్‌వ్యూ తీసుకున్నారు. వారితో సుదీర్ఘ మాటలు మాట్లాడినాను. అర్థ గం॥ నుండి 30,35,40 ని॥ వరకు కూడ ఒక్కక్క ఇంటర్‌వ్యూ కొనసాగెను. అందులో వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రటకన స్థాయి, ఇస్లాం బోధన, ప్రపంచ శాంతి, ఖిలాఫత్ మొ॥ అంశములు తెలిపితిని. వివరములు మీరు తరువాత చదువుదురు లేదా చూచెదరు. ఈ విధముగా అక్కడ జమాఅత్ పరిచయము చాలా విస్తృత రూపంలో జరిగినది. ప్రొ॥ గారు చెప్పినట్లు ఇస్లాం గురించి వాస్తవమైన బోధనను తెలుసుకోదలచినచో తప్పక అహ్మదీయులను చేర్చాలను అభిప్రాయము ఇప్పుడు ఈ దేశ విద్యావంతుల శ్రేనిలో కలిగినది.

ఇంటర్‌వ్యూల గురించి నేను చెప్పినట్లు ఇంటర్‌వ్యూ 5 అక్టోబర్‌న నన్‌స్పీట్ రేడియో చానల్ ఆర్.టి.వి.నన్‌స్పీట్ జర్నలిస్ట్ తీసుకున్నాడు. అది అక్కడి బైతున్నూర్ మస్జిద్ నుండే ప్రత్యక్ష ప్రసారం చేయబడెను. దీని ప్రత్యక్ష ప్రసారము ద్వారా మొత్తం ప్రపంచంలో వినబడెను. 5 అక్టోబర్‌నే హాలేండ్‌లోని ఒక రీజనల్ టెలివిజన్ స్టేషన్ గిల్డర్‌ల్యాండ్ జర్నలిస్ట్ ఇంటర్‌వ్యూ తీసుకొనెను. ఈ టి.వి. స్టేషన్ ద్వారా కూడ ఈ ప్రాంతములోని సుమారు 2 మిలియన్

కంటే అధిక ప్రజలకు ఈ సందేశము అందినది. మీ వద్ద బి.బి.సి.కు యున్న ప్రాముఖ్యత ఇక్కడ దీనికున్నదని ఆ జర్నలిస్ట్ స్వయముగా తెలిపెను.

అనంతరం 6 అక్టోబర్‌న హాలేండ్ నేష్నల్ పత్రిక జర్నలిస్ట్ ఇంటర్వ్యూ తీసుకొనెను. ఈ పత్రిక తక్కువ సంఖ్యలోనే ముద్రించబడును. అనగా 50 వేలు. కాని దీనిని ఇంటర్నెట్‌పై చదివే వారి సంఖ్య లక్షలలో యున్నది. 7 అక్టోబర్‌న మరో రీజ్నల్ పత్రిక జర్నలిస్ట్ వచ్చి ఇంటర్వ్యూ తీసుకొనెను. ఈ పత్రిక ముద్రణ సుమారు ఒక లక్ష గలదు. అనంతరం 9 అక్టోబర్‌న హాలేండ్ పత్రిక జర్నలిస్ట్ ఇంటర్వ్యూ తీసుకొనెను. దీని సంఖ్య కూడ చాలా యున్నదని అందురు. ఇదొక ధార్మిక పత్రిక. ఈ ఇంటర్వ్యూలు, మీడియా ద్వారా దైవకృపానుసారము చాలా పరిచయం జరిగినది.

సంక్షిప్తముగా నేను చెప్పినట్లు మొదటి ప్రయత్నములోనే ఇంత విస్తృత స్థాయిలో ప్రచారము జరిగినది. ఇలా వారి కార్యక్రమము చాలా మంచిగా యుండెను. హాలేండ్ మరో మూడు నేష్నల్ పత్రికలు పర్యటన పేరుతో వర్తలు, నివేదకలు ప్రచురించినవి. 9 పత్రికలు తమ ఇంటర్నెట్ ఎడీషన్‌లో వార్తలు ప్రచురించిరి. పత్రికల ద్వారా మొత్తం 3 మిలియిన్ కంటే అధిక ప్రజలకు సందేశము అందినది. నేను ప్రస్తావించిన ఆర్.టి.వి. రేడియో (ఇంటర్వ్యూ) కూడ పి.ఎన్.టి.వి. నెట్‌వర్క్ ద్వారా జాతీయ స్థాయిలో వెబ్‌స్ట్రీమ్ ద్వారా ప్రపంచమంతటా ప్రసారమైనది. ఈ విధముగా రేడియో ద్వారా సుమారు అర్థ మిలియన్ ప్రజల వరకు సందేశమందినది. వారి టి.వి. చానల్ కూడ పర్యటన పేరున 5 ని॥ వార్తను ప్రచురించెను. ఇందులో లోక్‌సభ, మస్జిద్ శంకుస్థాపన వార్త కూడ యుండెను. ఇంతే కాక దేశ నేష్నల్ టి.వి.లో వార్తలు ప్రసారమైనవి. ఇలా ఈ రెండు టి.వి. చానల్స్ ద్వారా 5 మలియిన్ ప్రజల వరకు సందేశమందినట్లు వారి అంచనా. మొత్తమ్మీద చూచినచో ఈ ప్రింట్ మీడియా ద్వారా వీరి మొదటి ప్రయత్నంలోనే హాలేండ్‌లో ఈ సారి 8 మిలియన్ ప్రజల వరకు సందేశమందినది.

హాలేండ్‌లో జమాఅత్ హాలేండ్ రెండవ మస్జిద్ శంకుస్థాపన చేయు అనుగ్రహము లభించినది. అల్లాహ్ తాలా దీని నిర్మాణమును త్వరగా పూర్తి చేయుగాక! 60 సం॥ తరువాత అక్కడి జమాఅత్ అధికారికంగా మస్జిద్ నిర్మించుచున్నది. కేంద్రములున్నవి. ఒకట్రెండు కేంద్రములను తీసుకున్నారు. కాని అధికారికంగా మస్జిద్ లేకుండెను. ప్రస్తుతము మస్జిద్ చాలా అవసరముండెను. శంకుస్థాపన వేడుకలో పాల్గొన్న అతిథుల సంఖ్య 102. అల్‌మేరె నగరములో మస్జిద్ నిర్మించబడుచున్నది. అక్కడి మేయర్, న్యాయమూర్తులు, న్యాయవాదులు, వైద్యులు, అర్కిటెక్ట్, ధార్మిక నాయకులు అనగా జీవితములోని వివిధ విభాగములకు చెందిన అతిథులు పాల్గొన్నారు. వీరే కాక గత వేడుకలో పాల్గొన్న అల్బానియా, మోంటినెగ్రో, క్రోషియా, స్వీడన్, స్పెయిన్, స్విట్జర్ల్యాండ్ అతిథులు కూడ పాల్గొనిరి.

అల్‌మేరె మేయర్ గారు తమ అభిప్రాయమును తెలుపుచు ఇట్లనిరి. మస్జిద్ గురించి మీరు తెలిపిన మీ విషయములను విని నేను చాలా ప్రభావితమైనాను. మీరిచ్చిన ఈ సందేశము శాంతియుత వాతావరణము నెలకొల్పుటకు చాలా ఉపయోగపడును. మనమందరము కలిసి దీనికి కార్యరూపమిచ్చుటకు ప్రయత్నించవలసిన అవసరమున్నది. మస్జిద్ ద్వారా ఈ శాంతియుత సందేశము తప్పక వ్యాపించునని మేము ఆశించుచున్నాము.

ఈ సందేశము అన్ని వర్గములకు ఒక కార్యరూపం అని అక్కడి లోకల్ కౌన్సిల్ సభ్యులనిరి. మరో రాజకీయ లిబరల్ పార్టీ యున్నది. దీని నాయకుడు ఇట్లనిరి. భవిష్యత్తులో శాంతి స్థాపనకు మీ జమాఅతే ఆధారము. నేష్నల్ ముస్లిమ్ రేడియో పేరున అక్కడ ఒక ముస్లిం రేడియో కూడ ప్రసారమగుచున్నది. మస్జిద్ శంకుస్థాపన రోజున నేష్నల్ ముస్లిమ్ రేడియో నాలుగున్నర ని॥ల నివేదికను అల్‌మేరెలో మస్జిద్ శంకుస్థాపన గురించి ప్రసారము చేసెను. ఇందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వితీయ అవతరణ గురించి తెలిపిరి. మసీహ్ మౌవూద్ ఖలీఫ అని, అల్‌మేరెలో మస్జిద్ శంకుస్థాపన కొరకు వచ్చినారని నా గురించి కూడ చెప్పినారు. శంకుస్థాపన సందర్భమున చేసిన ఉపన్యాసములోని కొన్ని భాగములను కూడ ఈ నివేదికలో వినిపించిరి. ఇంతేకాక మీడియా కూడ చాలా వార్తలు ప్రచురించెను.

అనంతరం జర్మనీలో 2 మస్జిదుల శంకుస్థాపన చేసినాను. నగర గౌ॥ పౌరులు, విద్యావంతుల శ్రేణి అక్కడికి కూడ వచ్చెను. ఇక్కడ కూడ మంచి వేడుకలు జరిగినవి. జమాఅత్ పరిచయం అక్కడ యున్నది. కాని జమాఅత్ పరిచయం అక్కడ మరింత పెరిగినది. హాలేండ్ నుండి జర్మనీ వెళు చున్నప్పుడు నోర్‌ధారన్‌లో మస్జిద్‌నకు శంకుస్థాపన చేసినాను. అక్కడ ఒక టి.వి. చానల్ ఇంటర్వ్యూ కూడ తీసుకొని, దానిని ప్రసారము చేసెను. ఒక మాజీ మేయర్ కూడ అక్కడికి వచ్చి యుండిరి. వేడుక తరవాత వారిట్లనిరి. ఈ ఆదివారము చర్చికి పోవలసిన అవసరం లేదని నేను నా మిత్రులకు చెప్పినాను. ఎందుకనగా మనకు అవసరమున్న విషయములు వీరి ఖలీఫా చెప్పినారు. ఈ విధముగా కూడ కొందరు తమ అభిప్రాయములను తెలుపుదురు. అల్లాహ్ తాలా నిజజీవితములో కూడ వారి హృదయములను తెరుచుగాక! వాస్తవముగా ఇస్లాం బోధనను అర్థము చేసుకొని స్వీకరించు వారగుదురు గాక! ఒక జర్మన్ స్త్రీ ఇట్లనిరి. వాస్తవముగా ఇది చాలా మంచి వేడుక. నాకు ఇస్లాం గురించి ఎక్కువ తెలియదు. కాని నేడు ఖలీఫతుల్ మసీహ్ చెప్పిన విధానము వలన నాకు మంచిగా అర్థమైనది.

మరో జర్మన్ వ్యక్తి ఇట్లనిరి. నేను ధార్మికంగా కేథలిక్‌ను. నేడు నేను మరో అందమైన ధర్మము అనగా ఇస్లాం గురించి తెలుసుకున్నాను. ఖలీఫా ఉపన్యాసము వలన ఇస్లాం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి నాలో పెరిగినది. వారు మాకు ఇస్లాం వాస్తవమును తెలిపినారు. ప్రేమ, సామరస్యము, శాంతి ఇస్లాం పునాదులని నాకు తెలిసినది. ఇస్లాం పొరుగు వారి హక్కులను నొక్కిచెప్పునను వారి విషయము నాకు చాలా నచ్చినది. మరో జర్మన్ మహిళ ఇట్లనిరి. నేను ధార్మికురాలిని కాదు. ఏ ధర్మమును నేను విశ్వసించను. ప్రపంచములో ఒక ఖలీఫా ఉన్నారను విషయము కూడ నాకు తెలియదు. కాని నేడు నేను ఆ ఖలీఫాను చూచితిని, వింటిని. కనుక ఇస్లాం గురించి సదభిప్రాయమును తీసుకొని నేను వెళ్లుచున్నాను. మస్జిద్ కేవలము ప్రార్థన కొరకే కాదు, ప్రజల సేవ కొరకు కూడ అని నేడు నేను నేర్చుకున్నాను. మస్జిద్‌లో పొరుగువారి హక్కులను చెల్లింతురని కూడ తెలుసుకున్నాను. మస్జిద్ శాంతిని వ్యాపించు స్థలమని నేను నేర్చుకొన్నాను. ఒక వ్యక్తికి ఇస్లాం గురించి కాగల ప్రశ్నలు, భయము నేడు ఇమామ్ జమాఅత్ ఉపన్యాసముతో దూరమగును.

మరో అతిథి జర్నలిస్ట్ ఇట్లనిరి. ఈ వేడుక తరువాత నేను జమాఅత్ ఇమామ్ ఇంటర్వ్యూ తీసుకోవాలని సంకల్పించితిని. కాని ఖలీఫతుల్ మసీహ్ ఉపన్యాసము వినిన తరువాత ఎటువంటి ఇంటర్వ్యూ అవసరం లేదని అనిరి. ఎందుకనగా ఇస్లాం గురించి రాగల భయము, ప్రశ్నలన్నిటికి ఖలీఫతుల్ మసీహ్ తమ ఉపన్యాసములో సమాధానమిచ్చిరి.

మరో మహిళ ఇట్లు తెలిపెను. వారి భర్త కూడ వచ్చియుండిరి. లోనికి రమ్మని అనగా నేను లోనికి రానని అనిరి. కార్లో వారిని అక్కడే దింపి వేసి మార్కింగ్‌లోకి పోయిరి. ఇది ముస్లిముల వేడకు. ఇక్కడ బాంబ్ పలే అవకాశమున్నదని నా మనసు చెప్పుచున్నది. కనుక నా ప్రాణము నాకు ప్రియమైనది, నీవు చనిపోదలచినచో నీవు వెళ్లుము. నేను రాను అనిరి. నీవు ఒక మంచి కార్యక్రమమును పోగొట్టుకున్నావని, అక్కడ శాంతి, ప్రేమానురాగము తప్ప మరేమియును లేకుండెనని ఇప్పుడు నేను బయటికి వెళ్లి వారికి తెలిపెదను. ఇంకో జర్మన్ మహిళ కూడ ఈ సందర్భమున వచ్చియుండిరి. ఉపన్యాసము వినుచుండగా ఇది సత్యము. ఇది సత్యమని అనుచుండిరి. తరువాత తమ అభిప్రాయములను ఇట్లు వెల్లడించిరి. నేను మొదటిసారి ఈ కార్యక్రమములో పాల్గొన్నాను. నేను మీ ఏర్పాట్లను చూచి ఆశ్చర్యపోయాను. మీ వ్యవస్థలోని ప్రతి వ్యక్తి చాలా శిక్షణపొందినట్లు కనిపించుచున్నాడు.

ఇటువంటి అభిప్రాయములు కూడ మనము శిక్షణపొందినవారిగా సదా కనిపించాలని మన దృష్టిని కలిగించుటకు ఉపయోగపడవలెను. తాత్కాలిక సందర్భములలోనే కాక శాశ్వతముగా మనలో ఈ మార్పులను కలిగించుకోవలెను. స్వాతంత్రము పేరున పిల్లలకు ఈ బోధననేను చాలా దుఃఖముతో చెప్పుచున్నాను. నేర్పబడిన ప్రవర్తనలను మేము జర్మన్లు పోగొట్టుకున్నాము.

మరల ఇట్లనిరి. నేను పిల్లలకు ఇంట్లో నేర్పదలచిన ప్రవర్తనలకు విరుద్ధముగా పాఠశాలలో బోధించుచున్నారు. కాని నాకిక్కడ మానవుని నిజమైన గౌరవము కనిపించుచున్నది.

స్వాతంత్ర్యము పేరున పిల్లలకు అందించుచున్న ఈ విద్య అధికమని ఈ ప్రజలు భావించుచున్నారు. ఇక్కడ నివసించేవారు స్వయముగా ఈ విషయముల వలన చాలా ఆందోళనలో యున్నారు. వీరి ప్రతి విషయము నిజమైనది కాదని, కనుక మీరు ఇస్లామీయ విలువలను గమనించుచు, పాటించుట అనివార్యమని మన ప్రతి కుటుంబములోని పిల్లలకు ప్రత్యేకముగా బోధించవలసిన అవసరమున్నది.

మరో అతిథిలైన పురుషులున్నారు. వారిట్లనిరి. క్రైస్తవ మతము నిర్జీవమైనది. పై పై మాటలు తప్ప స్ఫూర్తి లేనే లేదు. కాని నాకిక్కడ సజీవ

మతము కనిపించినది.

నేను ఆఫ్రికా గురించి అక్కడ నీరు కలభించదని ప్రస్తావించినాను. ఆఫ్రికాలో నీరు కూడ లభించదని మీరు ప్రస్తావించినప్పుడు అక్కడ ఒక స్త్రీ కూర్చొనియుండిరి. ఆఫ్రికాలో నీరు అందించుటకు అహ్మదియ్యా జమాఅత్ చేయుచున్న కృషిని విని తన 8 సం॥ల కుమారుని చెవిలో ఇట్లనెను. నీరును అస్సలు వృధా చేయకూడదు. అతని వెంట మరో మగ్గురు, నలుగురు పిల్లలు కూర్చొని యుండిరి. వ్రేలు సంజ్ఞతో వారి మాటలను వినుము, మీకు అర్థమగునని అనుచుండిరి.

ఇదే విధముగా మరో దంపతులు అక్కడ కూర్చొనియుండిరి. అక్కడ ఒక అహ్మదీయునితో ముసుగు గురించి సంభాషణ మొదలయ్యెను. పురుషులు మాత్రమే యున్నారు స్త్రీలెందుకు లేరు, స్త్రీల కొరకు వేరే ఏర్పాట్లు ఎందుకున్నవి అని అడిగిరి. వారు నా ఉపన్యాసము వినిరి. వారికి ముసుగు గురించి గల కారణము తెలుపబడెను. అప్పుడు వారిట్లనిరి. పశ్చిమములో స్త్రీ స్వాతంత్రము కేవలము పైపైనే గలదు. ఇది నిజమైన స్వాతంత్రము కాదు. మీరు ముసుగు భావము ను ఇప్పుడు తెలిపినందున ఇందులోనే స్త్రీ గౌరవము గలదని మాకు అర్థమైనది. ఇతరులకు ఇస్లాం బోధన అర్థమగుచున్నది. కనుక ముసుగు గురించి మన స్త్రీలకు కొన్ని సార్లు కలిగే అనుమానములు కలుగకూడదు. వారి ఆత్మ స్థైర్యము పెరగవలెను. ఎటువంటి అనుమానము, సందేహము కలుగకూడదు.

ఒక స్త్రీ తమ భర్తతో వచ్చియుండిరి. నేటి వేడుకలోని ప్రతి విషయము నాకు నచ్చినది. ఇస్లాం గురించి నేను చాలా అన్వేషించేవాడిని. ఇస్లాం సర్వము మేలని నాకు నేడు తెలిసినది. మనమందరము ఒకే దేవుని సృష్టి అయినందున మనమందరము కలిసిమెలిసి శాంతితో నివసించాలని చెప్పిన ఇమామ్ జమాఅత్ విషయము నాకు నచ్చినది. ఈ విషయములు నాపై చాలా ప్రభావము చూపెను. వారి భర్త కూడ ఇట్లనిరి. నేడు మీ ఖలీఫా ఏమేమి మాట్లాడుతారని నాకు కూడ చాలా వ్యాకులత యుండెను. కాని ఖలీఫా ఉపన్యాసము వినిన తరువాత వారి ప్రతి విషయముతో ఏకీభవించగలనని నేను చెప్పగలను. మస్జిదులు శాంతి నిలయములని నాకు నేడు తెలిసినది. వారు తమ ఉపన్యాసములో మొత్తం శాంతి గురించే మాట్లాడిరి. ప్రజలు పరస్పరము భయపడే బదులు పరస్పరము నమ్మవలెను. ఈ విషయములను వినిన తరువాత నాకు మస్జిదుల గురించి ఎలాంటి భయము మిగల లేదు. అక్కడికి వచ్చిన మరో మిత్రులు ఇట్లనిరి. నేను నాస్తికుడిని. మతమునకు విరోధిని. అన్ని రకాల ప్రజల కొరకు వారు సహనము కలిగియున్నారని నేడు మీ ఖలీఫా నిరూపించినారు. ఇస్లాం ఓర్పు గల ధర్మమని వారి ఉపన్యాసముతో నిరూపితమైనది. మనము మన వివాదములను, జగడములను అంతము చేసుకోవాలని ఖలీఫా సందేశముండెను. ఖలీఫా ప్రస్తావించిన విషయములన్నియు నేడు చాలా అవసరమను విషయమును నేను తిరస్కరించలేను.

మరో మహిళ ఇట్లనిరి. జమాఅత్ మాట్లాడిన విషయములు చాలా అవసరమైనవి. నేడు ప్రపంచము చీలికకు గురైనది. మనందరిని ఏకము చేయు విధముగా జమాఅత్ ఇమామ్ సందేశముండెను. ఖలీఫతుల్ మసీహ్ విషయములను కేవలం ముస్లిములు మాత్రమే కాదు క్రైస్తవులు, యూదులు, ఇతరులందరు వారి మాటల వైపు దృష్టి సారించవలెను. ఇస్లాం గురించి గల నా విరుద్ధ అభిప్రాయము సానుకూలముగా మారిపోయినది.

ఇక్కడి పత్రికలు కూడ వార్తలు ప్రచురించినవి. నోర్డన్ స్థానిక పత్రిక మస్జిద్ శంకుస్థాన వార్తను విపులముగా ముద్రించెను. నిజమైన ముస్లిములు శాంతి, ప్రేమ, ఐక్యతను ప్రోత్సహింతురని వ్రాసెను. తమ పొరుగువారితో మంచిగా వ్యవహరించుట ప్రతి వ్యక్తి కర్తవ్యము. నా ఉపన్యాసము పేరున మాట్లాడిరి. దీని ముద్రణ చాలా యున్నది. ఈ పత్రికల ద్వారా సుమారు మూడు లక్షల ఇరవై వేల మందికి సందేశమందినది.

అనంతరం నోర్డన్‌హోరన్‌కు చెందిన మస్జిద్ సాదిఖ్ గలదు. ఈ ప్రాంత టి.వి. దీని పేరున 2 ని॥ల వార్తను ప్రసారము చేసెను. దీనిని కొన్ని మిలియన్ ప్రజలు తిలకింతురు. అక్కడి స్థానిక పత్రికలున్నవి. ఈ పత్రికల పూర్తి సంఖ్య ఒక లక్ష 70 వరకున్నది. అన్నిటి కంటే పెద్ద దిన పత్రిక బిల్డ్ ప్రాంతీయ ఎడీషన్లలో కూడ వార్త ప్రచురితమైనది. శంకుస్థాపన పేరున ఇంతకు ముందు కూడ రెండు సార్లు వార్తలు ప్రచురితమైనవి. నోర్డన్ హొరాన్ మస్జిద్ వారత& రేడియో కూడ వచ్చినది. మొత్తమ్మీద అక్కడి రెండు మస్జిదుల శంకుస్థాపన పెట్టబడగా వాటి వార్తలు నాలుగు లక్షల తొంభై వేల ముద్రణ సంఖ్య పత్రికలలో వార్తలు వచ్చినవి. వీటి ద్వారా మస్జిద్ శంకుస్థాపన వార్తలు అందినవి, ఇస్లాం సందేశమందినది. వీటితో పాటు టి.వి., రేడియో చానల్స్‌లను వినే వారి సంఖ్య మిలియన్లలో గలదంటారు.

జామిఅ అహ్మదియ్యా జర్మని ప్రథమ తరగతి (విద్యార్థులు) తమ ఏడు సం॥ల కోర్సును పూర్తి చేసి, ఈ సం॥ ఉత్తీర్ణులైరి. 16 ముబల్లిఘీన్లు సిద్ధమైనారు. వారి వార్షిక కాన్వెకేషన్ (పట్టాలు బహుకరించుటకు నిర్వహించబడు విశ్వవిద్యాలయ సభ) కూడ యుండెను. జర్మని పర్యటన అసలు ఉద్దేశము ఇదే. బైతుస్సుబూహ్ చిన్న భవనములో కొన్ని గదులలో 2008వ సం॥లో జామిఅ ప్రారంభమయ్యెను. అన్ని వసతులు గల జామిఅ భవనమును వారిప్పుడు అల్లాహ్ తాలా అనుగ్రహముతో నిర్మించుకున్నారు. తరగతి గదులు, మాల్స్, గ్రంధాలయము, హాస్టల్ మొ॥ అన్ని యున్నవి. మంచి అందమైన భవనములున్నవి. అక్కడ కాన్వెకేషన్ యుండెను, వారి వేడుక యుండెను. దైవ కృపానుసారము అది కూడ చాలా మంచిగా యుండెను. ఉత్తమ రీతిలో సేవ చేయు అనుగ్రహము చదువు పూర్తి చేసుకున్న ఈ మరబ్బీలకు అల్లాహ్ కలిగించుగాక! విశ్వసనీయతతో తమ సమర్పణను పూర్తి చేయుటకు అనుగ్రహించుగాక!

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి.

"మన జమాఅత్ గురించి అల్లాహ్ తఆలా గొప్ప గొప్ప వాగ్దానములు గలవు. ఏ మానవుని వివేకము లేదా దూరదృష్టి లేదా ప్రాపంచిక సాధనములు ఈ వాగ్దానములకు మనలను చేర్చలేవు. అల్లాహ్ తఆలా స్వయముగా సాధనాలను అందించును. అప్పుడే కార్యము పూర్తి అగును."

(మల్ఫూజాత్ సంపుటి 7 పుట 430,431–ఎడీషన్ 1985 ఇంగ్లాండ్)

మరల వారిట్లనిరి.

"దేవుడు ఈ సంస్థను స్థాపించినాడు, అతని కృపాతోనే ఇది వ్యాపించుచున్నదని నాకు తెలుసు. అల్లాహ్ తఆలా సంకల్పించనంత వరకు ఏ జాతి ప్రగతి సాధించలేదు. అది వ్యాపించనూ లేదు. కాని అల్లాహ్ తఆలా కోరినది విత్తనము వలె అగును. విత్తనము కంటే ముందు దాని పెరుగుదల, దాని లక్షణములను ఎవరు అర్థము చేసుకోలేరు. ఆ జాతి ప్రగతిని కూడ కష్టతరం, అసాధ్యముగా భావింతురు."

(మల్ఫూజాత్ సంపుటి 7 పుట 430,431–ఎడీషన్ 1985 ఇంగ్లాండ్)

(అనగా విత్తనము మొలకెత్తునా లేదా అని ఎవరికి తెలియదు. కాని మొలకెత్తిన తరువాత ఫలించును, ఇదే విధముగా జాతి ప్రగతిని కూడ ప్రజలు ఇలాగే బావింతురు. పెరుగునో పెరగదో తెలియదు.) ఇది జరగాలని అల్లాహ్ తఆలా నిర్ణయించినప్పుడు జరుగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా వాగ్దానమున్నది. అది అతని నిర్ణయము. ఇన్షాఅల్లాహ్ తఆలా జమాఅత్ పెరుగును, వ్యాపించును, అభివృద్ధి చెందును. ఇదే వ్యవహారాము ప్రతి చోట జమాఅత్‌తో మనకు కనిపించుచున్నది. జరుగుచున్న ఇదంతా, నేను తెలిపిన నివేదిక మొత్తం అల్లాహ్ తఆలా కార్యములు. ఒకరి వ్యక్తిగత లేదా వ్యవస్థలోని కొందరి సభ్యుల గొప్పతనము కాదు. అల్లాహ్ తఆలా శుభముతోనేఈ కార్యక్రమము విజయవంతమైనది. అల్లాహ్ తఆలా నిర్ణయమును అర్థము చేసుకొంటూ చేయగలిగిన ప్రయత్నము మనము చేయవలెను. తద్వారా మనము కూడ దీనిలో భాగస్వాములగుదుము. అల్లాహ్ తఆలా శుభములను పొందువారమగుదుము. ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!. (ఆమీన్)

| వర్తమాన ఖలీఫా వాక్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కోరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 24 NOV 2022 Issue No. 47.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

## ఖాతమున్నబియ్యీన్ సరియైన భావము

(హజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రవచనములు)

✡ ✡ ✡

"నేను విస్తారముగా ఈ క్రింది విషయములను ముస్లిముల ముందు ఈ దైవ గృహములో స్పష్టముగా తెలుపుచున్నాను. గౌ॥ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం ఖత్మె నబువ్వత్‌ను నేను విశ్వసిస్తాను. ఖత్మె నబువ్వత్‌ను విశ్వసించని వ్యక్తిని అధర్ముడని, ఇస్లాం నుండి బహిష్కృతుడని భావించెదను."

*(తక్రీర్ వాజిబుల్ ఈలాన్, తబ్లీఘె రిసాలత్ సంపుటి 2 పుట 44)*

ఖత్మె నబువ్వత్‌ను నమ్మరను ఆరోపణను ఖండించుచు వారిట్లనిరి.

"మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించమని నాపై, నా జమాఅత్‌పై మోపుచున్న ఆరోపణ ఒక పెద్ద నింద. మేము ఎంత శక్తి, నమ్మకము, జ్ఞానము, అనుభవముతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా అని నమ్ముతామో, విశ్వసిస్తామో దాని లక్షల వంతు కూడ ఇతరులు నమ్మరు. వారి స్థాయి ఇది కానే కాదు. ఖాతముల్ అన్బియాలో నున్న వాస్తవము, గోప్యతను అర్థము చేసుకొనే చేసుకోరు. వారు తాత ముత్తాతల నుండి కేవలం ఒక పదమును వినియున్నారు. కాని దాని వాస్తవికత వారికి తెలియదు, ఖత్మె నబువ్వత్ ఏమిటో, దానిని విశ్వసించే భావమేమిటో తెలియదు. కాని మేము పూర్తి అనుభవముతో (దానిని అల్లాహ్ తాలా బాగుగా ఎరుగును) ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా అని నమ్ముతాము. అల్లాహ్ తాలా ఖత్మె నబువ్వత్ వాస్తవికతను మాకు ఏ విధముగా తెలిపెననగా మాకు త్రాగించిన విజ్ఞాన పానీయముతో మేమొక ప్రత్యేక ఆనందము పొందుతాము. ఈ చెలిమ నుండి త్రాగిన వారు తప్ప దానిని ఎవరు అంచనా వేయలేరు." *(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 241, 242)*

ఇంతే కాక వారు ప్రమాణపూర్వకముగా ఈ ప్రకటన చేసిరి.

"నేను అల్లాహ్ గౌరవ, వైభవ సాక్ష్యముగా చెప్పుచున్నాను. నేను విశ్వాసిని, ముస్లిమును. నేను అల్లాహ్ తఆలా, అతని పుస్తకములు, అతని ప్రవక్తలు, అతని దేవదూతలను, మరణము తరువాతి జీవితమును విశ్వసిస్తాను. మన ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం సర్వ ప్రవక్తలలో ఉత్తములు, ఖాతమున్నబియ్యీన్ అని నా విశ్వాసము."

*(అరబ్బీ పంక్తి అనువాదము: హమామతుల్ బుష్రా పుట 8)*

అహ్మదియ్య జమాఅత్ స్థాపకుల పదములలో అహ్మదియ్య జమాఅత్ ప్రతి సభ్యుడు బహిరంగముగా ఇట్లు డప్పు సాటింపు చేయుచున్నాడు, చేయుచు పోవును.

మేము ముస్లిముల ధర్మమును పాటిస్తాము. మనస్ఫూర్తిగా మేము ఖత్ముల్
ముర్సలీం సేవకులము.
అన్యారాధన, దురాచారమును మేము ద్వేషిస్తాము. మేము సర్వాధికారి అహ్మద్
(సల్లం) మార్గ ధూలిమి.
(ఓ వ్యతిరేకులారా!) మాకు మీరు అవిశ్వాస బిరుదునిస్తారు. మీకు శిక్ష గురించి
ఎందుకు భయము లేదు.

"ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపైనే ప్రవక్తృత్వ విశిష్టతలన్ని ముగిసినవని నేను ఎంతో నమ్మకము, దావాతో చెప్పుచున్నాను. వారికి వ్యతిరేకంగా ఒక సంస్థను స్థాపించు వ్యక్తి అసత్యుడు, మోసకారి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మరొకరిని ప్రవక్తగా విశ్వసించుచు వారి ఖత్మె నబువ్వత్‌ను ముక్కలు చేయు వ్యక్తి శాపితుడని నేను స్పష్టముగా తెలుపుచున్నాను. అందుకే అదే ముహమ్మదీయ ప్రవక్తృత్వ ముద్ర లేని వ్యక్తి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రవక్తగా వచ్చే ఆస్కారం లేదు. మా వ్యతిరేక ముస్లిములు పొరపాటు పడి ఖత్మె నబువ్వత్‌ను విడిచి ఇస్రాయీలీ ప్రవక్తను ఆకాశము నుండి దింపుచున్నారు. నేను తెలుపునదేమనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి, వారి శాశ్వత ప్రవక్తృత్వ చిన్నపాటి మహిమ ఏమనగా 13 వందల సం॥ల తరువాత కూడ వారి శిక్షణ, బోధనతో మసీహ్ మౌవూద్ వారి సమాజములో అదే ప్రవక్తృత్వ ముద్రను తీసుకొని వచ్చును. ఇది అవిశ్వాసమైనచో నేను ఈ అవిశ్వాసమును ఆశింతును. కాని వీరి తెలివి చీకటి పాలయ్యెను. ప్రవక్తృత్వ కాంతిలోని ఏ భాగము వీరికి లభించలేదు. కనుక దీనిని అర్థము చేసుకోలేరు. దీనిని అవిశ్వాసమని నిర్ణయించుచున్నారు. వాస్తవానికి దీనితో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్టత, వారి జీవిత సాక్ష్యము లభించును." *(అల్‌హకమ్:10 జూన్ 1905:పుట2)*

"వైభవోపేతుడైన అల్లాహ్ తాలా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమ్ గల వారిగా చేసెను. అనగా విశిష్టతలు ప్రసాదించే ముద్ర అందించెను. ఇది మరో ప్రవక్తకు నొసంగబడలేదు. అందుకే వారి పేరు ఖాతమున్నబియ్యీన్ అయినది. వారి ఆధ్యాత్మిక దృష్టి ప్రవక్తను సిద్ధము చేయును. ఈ పవిత్ర శక్తి మరెవ్వరికి లభించలేదు." *(హాషియా హఖీఖతుల్ వహీ : పుట 97)*

"ఒక సమాజపు వ్యక్తి కేవలము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణ వలన దైవవాణి, సువార్తవాణి ప్రవక్తృత్వ స్థాయి పొందినచో, సందేశహరుని పేరుతో సత్కరించబడినచో దీని వలన ప్రవక్తృత్వ ముద్ర తొలగిపోదు. ఎందుకనగా అతను సమాజపు వ్యక్తి, అతని స్వంత ఉనికి ఏమియును లేదు. అతని విశిష్టత అతను అనుసరించిన ప్రవక్త విశిష్టత. అతడు ప్రవక్త మాత్రమే అనబడడు, ప్రవక్త, సమాజపు వ్యక్తి అని అనబడును. కాని సమాజపు వ్యక్తి కాని ప్రవక్త వచ్చినచో ఖత్మె నబువ్వత్‌నకు విరుద్ధము ఏర్పడును." *(చశ్మ మసీహీ: 69 హాషియా)*

"నూతన శాసన ఆదేశములతో కూడిన ప్రవక్తృత్వము మాత్రమే అంతమైనది లేదా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణను వీడి ప్రకటించబడని దావా. కాని ఒక వ్యక్తిని దైవవాణిలో అల్లాహ్ తఆలా సమాజపు వ్యక్తిగా అభివర్ణించగా రెండవ వైపు అతని పేరు సందేశహరుడని నిర్ణయించినచో ఈ దావా పవిత్ర ఖుర్‌ఆన్‌నకు విరుద్ధము కాదు. ఎందుకనగా ఈ ప్రవక్తృత్వము సమాజపు వ్యక్తి అయినందున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వమునకు ఛాయగా యుండును. పూర్తి స్థాయి స్వతంత్ర ప్రవక్తృత్వము కాదు."

*(జమీమ మరాహీనె అహ్మదియ్య 5వ భాగము పుట 177-178)*

తమ ప్రవక్తృత్వ బిరుదు గురించి వారిట్లనిరి.

"ఈ సత్కారము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణతో నాకు లభించినది. నేను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజ వ్యక్తిని కానిచో, వారిని అనుకరించనిచో ప్రపంచములోని పర్వతములకు సమానంగా నా కర్మలు యుండినను ఈ దైవవాణి సత్కారము పొందేవాడిని కాదు. ఎందుకనగా ఇప్పుడు ముహమ్మదీయ ప్రవక్తృత్వము తప్ప మిగతా ప్రవక్తృత్వములన్నియు అంతమైనవి. శాసనముతో కూడిన ఏ సందేశహరుడు రాలేడు. కాని ముందుగానే సమాజపు వ్యక్తి అయిన శాసనరహిత సందేశహరుడు రావచ్చును. ఇదే తరహాలో నేను సమాజపు వ్యక్తిని, ప్రవక్తను కూడ."

*(తజల్లియాతె ఇలాహియ్య : పుట 24)*

"అల్లాహ్ తాలా పదే పదే నాకిట్లు వార్తనందించెను. అతడు నాకు ఎంతో గొప్పతనము ప్రసాదించును, నా ప్రేమను హృదయములలో నాటును, నా సంస్థ ప్రజలు విద్య, విజ్ఞానములో ఎంత నైపుణ్యము చెందుదురనగా తమ సత్య జ్యోతి, తమ నిదర్శనములు, తమ సంకేతములతో అందరిని అసమాధనపరచుదురు. ప్రతి జాతి ఈ చెలిమ నుండి నీరు త్రాగును. ఈ సంస్థ ఎంతో వేగముగా పెరుగును, వ్యాపించును. తుదకు భూమిని ఆవహించుకొనును. మధ్యలో అనేక ఆటంకములు ఏర్పడును. ఆపదలు వచ్చును. కాని అల్లాహ్ తఆలా అన్నిటిని మధ్యలో నుండి తొలగించును. తన వాగ్దానమును పూర్తి చేయును. అల్లాహ్ తఆలా నన్ను ఉద్దేశించి ఇట్లు తెలిపెను. రాజులు నీ వస్త్రముల నుండి శుభములు పొందు విధముగా నేను నీకు శుభము వెనుక శుభము ప్రసాదింతును.

కనుక ఓ వినువారు వినుము! ఈ విషయములను గుర్తుచుకొనుము! ఈ భవిష్యవాణీలను తమ పెట్టెలలో భద్రపరచుకొనుము! ఇది అల్లాహ్ తఆలా వాఖ్యము. ఒక రోజు పూర్తి అగును."

*(తజల్లియాతె ఇలాహియ్య : పుట 21-23)*

"'.... నన్ను తిరస్కరించిన వారు, నాపై ఆరోపణలు చేయువారు వారు నన్ను గుర్తించలేదు. ఎవరైతే నన్ను స్వీకరించారో ఆ తరువాత కూడ అనుమానాలను కల్గియున్నచో అతడు వారికంటే దురదృష్టవంతుడు. చూసి కూడ అంధుడైనాడు. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 73-74 ఎడిషన్ 1984)

ఇది విశ్వాస ప్రామాణికం. మన అందరి ప్రామాణికం ఇలా ఉండాలి.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz